RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY | తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 237 ISSUE NO : 237 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | ఆదివారం, మార్చి,15, 2026 Sunday, March,15, 2026 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-



## చివరి దశకు మావోయిస్టుల పోరాటం

**వరంగల్,తెలంగాణ దిశ :** తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒక కీలకమైన అధ్యాయం అవిష్కృతంకానుంది. దశాబ్దాల కాలంగా సాయుధ పోరాట బాటలో సాగిన మావోయిస్టులు భారీ సంఖ్యలో జనజీవన స్రవంతిలో కలిసేందుకు సిద్ధమయ్యారు. . దశాబ్దాల కాలంపాటు అజ్ఞాతంలో ఉండి, సాయుధ పోరాటమే మార్గమని నమ్మిన మావోయిస్టు అగ్రనేతలు రాజకీయ పార్టీ ఏర్పాటు దిశగా ఆలోచన చేస్తున్నారు. జనజీవన స్రవంతిలో కలిసిన తర్వాత సీనియర్ నాయకులంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. దాదాపు గంటసేపు సాగిన సమావేశంలో మావోయిస్టు నేతలు తమ అంతరంగాన్ని ఆవిష్కరించారు. వారి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ క్రమంలోనే రాజకీయ పార్టీ విషయం కూడా చర్చకు వచ్చింది. నాలుగున్నర దశాబ్దాల పాటు అడవిని నమ్ముకొని పోరాటం చేసిన కీలక నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇటీవలే డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో లొంగిపోయిన మావోయిస్టు పొలిట్ బ్యూరో సభ్యుడు, సెంట్రల్ మిలటరీ కమిషన్ ఇన్‌ఛార్జ్ తిప్పిరి తిరుపతి(దేవ్‌జి),



## 3 కార్పొరేషన్లకు విడివిడిగా ఎన్నికలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** హైదరాబాద్ మహానగర పాలనలో కొత్త అధ్యాయం మొదలైంది. జీహెచ్ఎం సీని మూడు కార్పొరేషన్లుగా విభజిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇప్పటికే అమలులోకి వచ్చింది. ముగ్గురు కమిషనర్ల నియామకం కూడా పూర్తి కావ డంతో, ఇప్పుడు అందరి దృష్టి ఎన్నికల నిర్వహణపై పడింది. అయితే, మూడు కార్పొరేషన్లకు ఒకేసారి కాకుండా, ఒక్కో కార్పొరేషన్‌కు విడివిడిగా ఎన్నికలు నిర్వహి ంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇలా చేయ డానికి లోతైన రాజకీయ వ్యూహం ఉన్నట్లుగా చెబుతు న్నారు. ప్రస్తుతం ఒక్కో మున్సిపల్ కార్పొరేషన్ లో వంద వార్డులు ఉన్నాయి. అయితే వాటిని మార్చాల నుకుంటున్నారు. వార్డుల సంఖ్యను పెంచడం ద్వారా ఏ ఒక్క రాజకీయ పార్టీకి ఏకపక్షంగా పట్టు చిక్కకుండా చేయాలన్నది సర్కార్ ఆలోచనగా చెబుతున్నారు. గ్రేటర్ పరిధిలోని బలమైన ఓటు బ్యాంకులను ముక్కలు చేయడం ద్వారా రాజకీయ శక్తిని వికేంద్రీకరించాలని చూస్తోంది. ఈ వార్డుల పునర్విభజన ఫలితాలే రాబోయే రోజుల్లో కొత్తగా ఏర్పడిన మూడు కార్పొరేషన్ల మేయర్ పీఠాలను ఎవరు అధిరోహించాలనేది..



### తెలంగాణలో టెన్త్ పరీక్షలు ప్రారంభం

## అరగంట ముందుగానే కేంద్రాలకు అనుమతి

**హైదరాబాద్,తెలంగాణ దిశ** తెలంగాణలో పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యా యి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరగను న్నాయి. అరగంట ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షలు ఏప్రిల్ 16 వరకు కొనసాగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. 2676 కేంద్రాల్లో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన పరీక్షా కేంద్రాల లోనికి అనుమతిస్తామని అధికారులు చెప్పారు. పలు కేంద్రాల్లో విద్యార్థులకు ఆల్‌ది బెస్ట్ చెబుతూ ప్లెక్సీలు వెలిశాయి. ఇందులో 5,17,727మంది రెగ్యులర్, ఒకసారి ఫెయిలైన 10,512మంది విద్యార్థులు ఉన్నారు.




## యుద్ధ ప్రభావం ప్రజలపై పడకుండా మేం చూస్తుంటే.. కాంగ్రెస్ భయాందోళనలు సృష్టిస్తోంది

మోదీ తీవ్ర ఆగ్రహం

డిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల ప్రభావం మనపై ఉందని, ఒక విధంగా యుద్ధం లాంటి పరిస్థితి కనిపిస్తోందని, ఇలాంటి తరుణంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా కేంద్ర ప్రభుత్వం సమర్థవంతంగా ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ దేశంలో, ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. అసోంలోని సిల్చార్‌లో ప్రధానమంత్రి పర్యటించారు. ఇక్కడ నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధానికి సంబంధించి భారతీయుల్లో ఆందోళనలు సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.





## ఇరాన్ క్షిపణి దాడిలో దెబ్బతిన్న 5 అమెరికా రీఫ్యూయలింగ్ విమానాలు

దుబాయ్: సౌదీ అరేబియాలోని ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్‌బేస్‌లో ఉన్న రీఫ్యూయలింగ్ విమానాల పై ఇరాన్ క్షిపణి దాడి చేసింది. ఆ దాడుల్లో సుమారు అయిదు రీఫ్యూయలింగ్ విమానాలు స్వల్పంగా ధ్వంసమైనట్లు తెలిసింది. అమెరికాకు చెందిన ఓ మీడియా ఈ కథనాన్ని రాసింది. సౌదీ బేస్‌లో ఉన్న విమానాలపై ఇటీవల దాడి జరిగిందని, ఆ దాడిలో స్వల్పంగా ఆ విమానాలు దెబ్బతిన్నాయని, కానీ అవి పూర్తిగా ధ్వంసం కాలేదని ఆ రిపోర్టులో పేర్కొన్నారు. దెబ్బతిన్న రీఫ్యూయలింగ్ విమానాలకు రిపేర్ చేస్తున్నట్లు తెలిపారు. ఇక అమెరికాకు చెందిన రీఫ్యూయలింగ్ విమానం.

## నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాల ఎంపిక

**తెలంగాణ నుంచి ములుగు జిల్లాకు అవకాశం..!**

న్యూఢిల్లీ,మార్చి14 : గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబాల ఆర్థికాభి వృద్ధికి క్రెష్ సెంటర్లు చాలా అవసరమని తెలంగాణ గ్రామీణా భివృద్ధిశాఖ మంత్రి సీతక్క వివరించా రు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లల సంరక్షణ కోసం గ్రామాల్లో క్రెష్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం క్రెష్ సెంటర్ వర్కర్లకు రూ. 5,000 మాత్రమే వేతనం ఉండటంతో సిబ్బంది కొరత ఏర్పడుతోందని.. దీంతో వేతనాలు పెంచాలని కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవిని కోరినట్లు మంత్రి సీతక్క తెలిపారు. ఈ ప్రతిపాదనపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 1,000 క్రెష్ సెంటర్లు పనిచేస్తున్నాయని.. తక్కువ వేతనాల కారణంగా సిబ్బంది కొరత ఉందని తెలిపారు.



## అసెంబ్లీలో ప్రధాన సమస్యలు అజెండా కావాలి !

హైదరాబాద్, : అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 16న సోమవారం నుంచి ప్రారంభం కాబోతున్నాయి. సమస్య లు అనేకం ఉన్నాయి. సమస్యలపై చిత్తశుద్ధితో చర్చించా లి. ప్రజల కోణంలో సమస్యలపై చర్చలు జరగాలి. అంతే తప్ప అధికార, విపక్షాల మాటల యుద్ధానికి అసెంబ్లీ వేదిక కారాదు. తెలంగాణ ఏర్పాడి 12 ఏళ్లు కావస్తున్నా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. నాయకులు బాగుపడు తున్నారే తప్ప ప్రజలు బాగు పడడం లేదు. జీతాలకు డబ్బులు లేవు. ఉన్న డబ్బులు మిత్తీలకు సరిపోవడం లేదు. ట్రిలియన్ ఎకానమీ మాటలు మాట్లాడే ముందు, అప్పలను కంట్రోల్ చేయడం, దుబారా ఖర్చులను తగ్గించడం, ఉయిత పథకాలపై సమీక్షించడం అవసరం. ఖమ్మం జిల్లా వెలుగమట్లలో అన్యాయంగా పేదల ఇళ్ళు కూల్చి వారిని రోడ్డున పడేశారు. దానికి సమాధానం చెప్పాలి.



**మెదక్,తెలంగాణ దిశ :** మెదక్ జిల్లాలో హృదయ విదారక సంఘటన వెలుగులోకి వచ్చింది. శివ్వంపేట మండలం ఉసిరికపల్లి గ్రామశివారు లో అర్ధరాత్రి చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో పాంబండ గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాజు మృతిచెందారు. నాగరాజుకు శనివారం అంత్యక్రియలు జరగాల్సి ఉంది. అయితే ఈ దు:ఖాన్ని దిగమింగుకొని ఆయన కొడుకు ధనుశ్ పదోతరగతి పరీక్షకు హాజరయ్యాడు. ఈ విషాదకర సంఘటన ప్రతి ఒక్కరినీ కలిచివేస్తోంది.

## తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి

- ఇంట్లో శవం...పరీక్ష హాలులో విద్యార్థి
- మెదక్ జిల్లాలో కంటతడిపెట్టించిన ఘటన



## శక్తివంతంగా మారుతున్న తెలంగాణ జాగృతి

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం ఒక అనూహ్య మార్పు కనిపిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత బీఆర్ఎస్ పార్టీ ప్రధాన నేతలు ఇంకా ప్రతిపక్ష పాత్ర పోషించడంలో కొంత తడబడుతు న్నారనే విమర్శలు ఉన్నాయి. తాము ఇంకా సమర్థవంతమైన ప్రతిపక్షంగా మారలేకపోతున్నాం అని గతంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ పరిస్థితికి అద్దం పడుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ కంటే వేగంగా ఆమె క్షేత్రస్థాయి సమస్యలపై స్పందిస్తూ, ప్రజల్లోకి దూసుకుపోతున్నారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలోని వెలుగుమట్లగ్రామంలో పేదల ఇళ్ల కూల్చివేతపై కవిత చేసిన పోరాటం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు కారణం ?వుతోంది. నిరాశ్రయులైన కుటుంబాల కోసం ఆమె ఏకంగా ఖమ్మం నడిబొడ్డున ఆమరణ నిరాహార దీక్షకు దిగడం, పోలీసుల నిర్బంధాన్ని సైతం లెక్కచేయకుండా పోరాడటం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బీఆర్ ఎస్ కేడర్ అంతా స్తబ్దుగా ఉన్న తరుణంలో, ఆమె నేరుగా గ్రౌండ్ లెవల్‌లోకి వెళ్లి బాధితులకు భరోసా ఇవ్వడం ద్వారా అటు పార్టీ శ్రేణుల్లో, ఇటు ప్రజల్లో ఆమెపై సానుభూతి , మద్దతు పెరుగడానికి కారణం అయింది.

# మారుమూల ప్రాంతాలకు మొబైల్ న్యాయ సేవలు...

## - రెండు మొబైల్ లోక్ అదాలత్ వ్యాన్ల ప్రారంభం






**హైదరాబాద్, మార్చి 14, (తెలంగాణ దిశ) :** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు న్యాయ సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో రెండు మొబైల్ లోక్ అదాలత్ వ్యాన్లు, మల్టీ యుటిలిటీ వాహనాలను కొనుగోలు చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలోని 34 జిల్లా న్యాయ సేవా సంస్థలకు (డిఎల్ఎస్ఎ) కేవలం నాలుగు మొబైల్ వ్యాన్లు మాత్రమే అందుబాటులో ఉండటంతో, చట్టపరమైన అవగాహన కార్యక్రమాలు, న్యాయ సేవల ప్రచారం, జైలు సందర్శనలు వంటి కార్యక్రమాల కోసం వాటిని నెలవారీ రొటేషన్ పద్ధతిలో ఉపయోగిస్తున్నారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మార్గదర్శకాలతో పాటు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, టిఎస్ఎల్ఎస్ఎ ల పాట్రన్-ఇన్-చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, టిఎస్ఎల్ఎస్ఎ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ పి. సామ్ కోషి జారీ చేసిన ఆదేశాల మేరకు నల్సా గ్రాంట్స్ ద్వారా ఫోర్స్ ట్రావెలర్-4020 డబ్ల్యూబిఐఎస్ వి వన్ మోడల్‌కు చెందిన రెండు మల్టీ యుటిలిటీ వాహనాలను టిఎస్ఎల్ఎస్ఎ కొనుగోలు చేసింది. ఈ వాహనాల ద్వారా ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందించడం, గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా బలహీన వర్గాలకు చట్టపరమైన అవగాహన శిబిరాలు నిర్వహించడం, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, వివిధ చట్టాలపై షార్ట్ ఫిల్మ్‌ల ప్రదర్శన ద్వారా చైతన్యం కలిగించడం వంటి సేవలు అందించనున్నారు. అలాగే వీడియో కాన్ఫరెన్సింగ్ సదుపాయంతో బాధితులు న్యాయవాదులను సులభంగా సంప్రదించే అవకాశం కల్పించనున్నారు. వివాదాలను వేగంగా పరిష్కరించేందుకు మొబైల్ లోక్ అదాలత్‌లను కూడా ఈ వాహనాల ద్వారా నిర్వహించనున్నారు. నల్సా పథకాలు, చట్టపరమైన అవగాహన కార్యక్రమాల అమలుకు క్లస్టర్ జిల్లాలకు మొబైల్ లోక్ అదాలత్ వ్యాన్ నెలవారీ షెడ్యూల్ రూపొందించి ముందుగానే డిఎల్ఎస్ఎ లకు తెలియజేస్తారు. అనంతరం ఆయా జిల్లాల ఛైర్‌పర్సన్లు తమ పరిధిలోని గ్రామాలను కవర్ చేసే విధంగా నెల రోజుల టూర్ ప్రోగ్రామ్




రూపొందిస్తారు. ఈ రెండు మొబైల్ లోక్ అదాలత్ వ్యాన్లను భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి, నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ విక్రమ్ నాథ్ శనివారం హైదరాబాద్‌లోని హైటెక్స్ సమీపంలోని నోవాటెల్ హెచ్ఐసీసీ వేదికగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సతీష్ చంద్ర శర్మ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అనిరుద్ధ బోస్ పాల్గొన్నారు. అలాగే తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, టిఎస్ఎల్ఎస్ఎ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ పి. సామ్ కోషి, హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జస్టిస్ కె. లక్ష్మణ్, హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయ ప్రముఖులు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల ప్రాధికార సంస్థ సభ్య కార్యదర్శి చి. పంచాక్షరి, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, ప్రధాన జిల్లా న్యాయమూర్తి వి. బాల భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచక్ర కాలనీలో పార్కులను మోడ్రన్ పార్కులుగా అభివృద్ధి చేస్తాం

## - మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి



**కాప్రా, మార్చి 14, (తెలంగాణ దిశ) :**కాప్రా డివిజన్ పరిధిలోని శ్రీచక్ర కాలనీలో పార్కులను ఆధునిక పార్కులుగా అభివృద్ధి చేస్తామని కాప్రా డివిజన్ మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి తెలిపారు. శ్రీచక్ర కాలనీలో ఆయన పర్యటించి కాలనీ ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీ వాసుల ఆత్మీయ ఆహ్వానం మేరకు కాలనీలో పర్యటించానని తెలిపారు. పర్యటనలో భాగంగా స్థానికులు తన దృష్టికి తీసుకువచ్చిన రెండు పార్కులను ఆధునిక పద్ధతిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ పార్కుల్లో సుందరీకరణ పనులు చేపట్టి రంగులు వేయించడం, చైన్ ఫెన్సింగ్ ఏర్పాటు, వాకింగ్ ట్రాక్ నిర్మాణం, చిన్నారుల కోసం ప్రత్యేక చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు చేయడం, అలాగే పచ్చదనం పెంపొందించేలా వివిధ రకాల మొక్కలు నాటడం వంటి పనులు చేపడతామని చెప్పారు. ఇప్పటికే కాప్రా డివిజన్‌లో పలు కాలనీలలో థీమ్ పార్కులు, మోడ్రన్ పార్కులు నిర్మించామని ఆయన పేర్కొన్నారు. పదవీతో సంబంధం లేకుండా కాప్రా డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శ్రీచక్ర కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు స్వర్ణరాజు శివమణి సేవలను గుర్తు చేసుకుంటూ ఆయనను ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు డీఈ బాలకృష్ణ, ఏఈ స్రవంతి, జలమండలి మేనేజర్ అమర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ సర్కిల్--9లో రూ.8.36 కోట్ల అభివృద్ధి పనులు మంజూరు

**ఉప్పల్, మార్చి 14, (తెలంగాణ దిశ) :**జీహెచ్ఎంసీ ఉప్పల్ సర్కిల్--9 పరిధిలోని రామంతపూర్ (వార్డు నెం.26), వెంకట్‌రెడ్డి నగర్ (వార్డు నెం.27) ప్రాంతాల అభివృద్ధికి సంబం ధించిన పలు కీలక పనులకు మొత్తం రూ.8.36 కోట్ల నిధులు మంజూరు చేయబడినాయి. ఈ నిధులతో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, సీసీ రోడ్లు, బాక్స్ డ్రెయిన్‌లు, కల్వర్టులు, కమ్యూనిటీ సదుపా యాలు, శ్మశాన వాటిక అభివృద్ధి వంటి మొత్తం 15 అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. వెంకట్‌రెడ్డి నగర్ వార్డులో రవీందర్ నగర్ వద్ద బాక్స్ కల్వర్టు నిర్మాణానికి రూ.36 లక్షలు కేటాయించారు. మధురా నగర్ నుంచి వివేక్ నగర్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.62 లక్షలు, సాయి రామ్ కాన్వెంట్ పాఠశాల నుంచి యాదయ్య హోటల్ వరకు సీసీ రోడ్డు పనులకు రూ.51 లక్షలు మంజూరు చేశారు. రామ్ రెడ్డి నగర్‌లోని వివిధ వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.70 లక్షలు, సాయికృష్ణ కాలనీలోని వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.90 లక్షలు కేటాయించారు. అదే విధంగా వాసవీ నగర్ నుంచి రామ్ రెడ్డి నగర్ మీదుగా ఎస్‌టీపీ వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి రూ.1.99 కోట్లు కేటాయించడం ప్రధానమైన పనిగా నిలిచింది. మేజర్ నాలా నుంచి కామాక్షిపురం కమ్యూనిటీ హాల్ వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి రూ.75 లక్షలు మంజూరు చేశారు. బృందావన్ గార్డెన్‌లో దెబ్బతిన్న కాంపౌండ్ వాల్ మరమ్మతులు, పెయింటింగ్ పనులకు రూ.13 లక్షలు కేటాయించారు. రామంతపూర్ వార్డులో భవానీనగర్‌లో షెడ్ నిర్మాణం, పెయింటింగ్, ఫ్లోరింగ్ పనులకు రూ.15 లక్షలు కేటాయించారు. పాత రామంతపూర్‌లోని అంబేద్కర్ సేవా సంఘంలో స్టోర్ రూం నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు చేశారు. రాజేంద్ర నగర్ శ్మశాన వాటికకు



మరమ్మతులు, పెయింటింగ్ పనులకు రూ.20 లక్షలు కేటాయించారు. ఇందిరా నగర్ ఈద్గా వద్ద వెయిటింగ్ హాల్ మరియు స్టోర్ రూమ్ నిర్మాణానికి రూ.38.50 లక్షలు కేటాయించారు. ఇందిరా నగర్ చిన్న చెరువు సమీపంలో బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి రూ.98 లక్షలు మంజూరు చేయగా, పాత రామంతపూర్ వద్ద ఎస్‌డబ్ల్యూ డ్రెయిన్ పునర్నిర్మాణానికి రూ.29 లక్షలు, భవానీనగర్‌లోని శ్రీసాయి హాస్పిటల్ నుంచి ధోబీఘాట్ వరకు డ్రెయిన్ పునర్నిర్మాణానికి రూ.19 లక్షలు కేటాయించారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే కాలనీల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు ప్రజలకు మరింత సౌకర్యం కలుగనుంది. రామంతపూర్, వెంకట్‌రెడ్డి నగర్ ప్రాంతాల అభివృద్ధికి నిధులు మంజూరు కావడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల అమలుకు సహకరించిన మాజీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, అలాగే ఈ పనులు సాధించేందుకు కృషి చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికు స్థానిక ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

## - బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి




**కుత్బుల్లాపూర్, మార్చి 14, (తెలంగాణ దిశ) :**భారతీయ జనతా పార్టీ ప్రగతి నగర్ డివిజన్ ఆధ్వర్యంలో ప్రగతినగర్ డివిజన్ స్థానిక అధ్యక్షుడు నరేంద్ర చౌదరి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు, ప్రగతినగర్ డివిజన్ ప్రభరి శిల్పారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక అధ్యక్షుడు నరేంద్ర చౌదరి బిజెపి పతాక ఆవిష్కరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ శిల్పారెడ్డి మాట్లాడుతూ పార్టీ యొక్క సంస్థాగత నిర్మాణం మీద దృష్టి పెట్టాలని బూత్ లెవెల్ నుండి పన్నా ప్రముఖ వరకు సుశిక్షితులైన కార్యకర్తలతో నిర్మాణం జరిగినప్పుడు మాత్రమే విజయ అవకాశాలు దక్కుతాయని తెలియజేశారు. నిజాంపేట కార్పొరేషన్ నుండి పునర్విభజన జరిగిన సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వచ్చిన ప్రగతి నగర్ డివిజన్ విజయమే లక్ష్యంగా పనిచేయాలని తెలియజేశారు. ఇది సమిష్టి కృషితోనే సాధ్యమని, ప్రతి ఒక్కరూ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రశిక్షణ తరగతులలో భాగంగా ప్రగతి నగర్ డివిజన్లో కూడా ప్రశిక్షణ తరగతులను ఏర్పాటు చేసుకోవాలని అందరూ పాల్గొని సంస్కృతి జాతీయవాద సిద్ధాంతంతో ఏర్పడిన భారతీయ జనతా పార్టీ యొక్క విధి విధానాల గురించి శిక్షణ పొందాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా స్థానిక సమస్యలు తెలుసుకొని శక్తివంతమైన కార్యకర్తగా మారాలని, అనుక్షణం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల మీద పోరాడాలని, స్థానిక డివిజన్ లో ఎదురయ్యే సవాళ్లు అనుకూల అంశాలను గురించి ప్రస్తావిస్తూ ప్రగతి నగర్ డివిజన్ ఉన్న ప్రాంతానికి సంబంధించి టీచర్స్ ఎమ్మెల్సీగా భారతీయ జనతా పార్టీ ఏవిఎన్ రెడ్డి అదే విధంగా స్థానికంగా పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఘన విజయం సాధించిన తీరు పార్టీ యొక్క బలాన్ని సూచిస్తుందని అదే విధంగా నూతన సైబరాబాద్ కార్పొరేషన్ పీఠాన్ని భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకోవటానికి అనుసరించాల్సిన వ్యూహాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధ్యక్షులు నరేంద్ర చౌదరి జిల్లా కార్యదర్శి ప్రొఫెసర్ చంద్రమౌళి జిల్లా నాయకులు డాక్టర్ ఎంఆర్ఎస్ రాజు, రచ్చ చక్రధర్, సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, మైలారం అశోక్, శివ కుమార్ గుప్తా, గజ్జెల్లి సంతోష్, ఎజల్లీ విజయ్, విత్తనాల సతీష్, అర్జున్, డాక్టర్ రవి, వేణుమాధవ్, సతీష్, కృష్ణ, రవీంద్ర, మహిళా మోర్చా నాయకురాళ్లు వడ్లమూడి సులోచన, భారతి, మోక్ష శ్రీ, లక్ష్మీ, నవ్య, నల్లమల వెంకట్, చిరంజీవి పట్నాయక్, పవన్, బోడేపూడి శ్రీనివాస్, అట్లూరి రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా సర్కిల్‌లో మెగా ఈ--వేస్ట్ సేకరణ... 1633 కేజీలు సేకరణ





**కాప్రా, మార్చి 14, (తెలంగాణ దిశ) :**ప్రజాపాలన పట్టణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మెగా ఈ--వేస్ట్ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు కాప్రా సర్కిల్‌లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి ఆధ్వర్యంలో సైనిక్పురి వార్డు కార్యాలయం, కాప్రా, ఏఎస్ రావునగర్, కుషాయిగూడ, ఈసీ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రాంతాల్లో మొత్తం 5 కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 1633 కేజీల ఈ--వేస్ట్ సేకరించినట్లు అధికారులు తెలిపారు. కేవలం కలెక్షన్ సెంటర్లలో మాత్రమే కాకుండా వీధుల్లో కూడా మైకుల ద్వారా ప్రచారం నిర్వహిస్తూ శానిటేషన్ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఈ--వేస్ట్ సేకరించారు. సేకరించిన వస్తువులను మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఎంపిక చేసిన ఏజెన్సీలకు అప్పగించి, వారు నిర్ణయించిన రేటు ప్రకారం ఆయా వస్తువుల యజమానులకు నగదు అందజేస్తారు. కాప్రా సర్కిల్ ప్రాంతంలో ఆర్ఈసీఓ ఏజెన్సీ ద్వారా ఈ ఈ--వేస్ట్ మెటీరియల్‌ను డిస్పోజ్ చేశారు. ఈ కార్యక్రమం ఆదివారం కూడా కొనసాగుతుందని సర్కిల్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ (సాలిడ్ మేనేజ్‌మెంట్) రవి, శానిటేషన్ సూపర్ వైజర్ సుదర్శన్, జవాన్లు సుధీర్, రామకృష్ణ, శ్రీనివాస్, ఎస్ఎఫ్ఏలు వసంత లక్ష్మి, సంజీవ్, ఇంచార్జీ ఎస్ఎఫ్ఏ అంజలి, అలాగే శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# చేపల మార్కెట్ వద్దంటూ నిరసన

**కుత్బుల్లాపూర్, మార్చి 14, (తెలంగాణ దిశ) :**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్ డివిజన్ లో గల ప్రశాంతి హిల్స్ కాలనీలో మున్సిపాలిటీ వాళ్లు ఏర్పాటు చేయ తలపెట్టిన చేపల మార్కెట్ కు వ్యతిరేకంగా కాలనీవాసులు శనివారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానికుల అభిప్రాయాలు తీసుకోకుండా దేవాలయాలు, పార్కులు మధ్యలో చేపల మార్కెట్ ఏర్పాటు చేయాలనుకోవడం అవివేకమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత దృష్ట్యా చేపల మార్కెట్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్ ఈ కార్యక్రమానికి హాజరై వారి న్యాయబద్ధమైన డిమాండ్ కు సంపూర్ణ మద్దతు తెలిపారు.



# డిఏఈ కాలనీలో రంజాన్ తోఫా కిట్ల పంపిణీ







**కుషాయిగూడ, మార్చి 14, (తెలంగాణ దిశ) :** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కుషాయిగూడ డివిజన్‌లో డీఏఈ కాలనీలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఆనందాన్ని పంచే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసం సోదరభావం, సహనశీలత, సేవాభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు ఆచరిస్తూ ఆధ్యాత్మికంగా ముందుకు సాగే ఈ పవిత్ర సమయంలో ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ తోఫా వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బొంతు శ్రీదేవి యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి, కె. సీతారాం రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ రావునగర్‌లో బస్తీ దవాఖాన విస్తరణకు శంకుస్థాపన





**ఏఎస్ రావునగర్, మార్చి 14, (తెలంగాణ దిశ) :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏఎస్ రావునగర్‌లో ఉన్న బస్తీ దవాఖాన భవనం విస్తరణ పనులకు ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం బస్తీ దవాఖానలను బలోపేతం చేస్తున్నామని అన్నారు. ఏఎస్ రావునగర్ బస్తీ దవాఖాన భవనాన్ని విస్తరించడం ద్వారా ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. విస్తరణ పనులు పూర్తయిన తర్వాత రోగులకు సౌకర్యవంతమైన చికిత్సా వాతావరణం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, సీపీఐ నాయకులు బోస్, వైద్యులు డాక్టర్ సత్యవతి, డాక్టర్ రమాదేవి, కె. ఈశ్వరయ్య, డాక్టర్ ఆర్. కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## మరో యుద్ధం తప్పదా..?

పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు కమ్ముకుంటున్నాయి. వెనెజెవెలా అధ్యక్షుడిని కిడ్నాప్ చేసిన తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యుద్ధ కాంక్షతో రగిలిపోతున్నాడు. ఇప్పటికే ఆర్థిక సంక్షోభంతో రగిలిపోతున్న ఇరాన్‌పై యుద్ధానికి సిద్ధమవుతున్నాడు. ఇప్పటికే ఇరాన్‌కు పలుమార్లు వార్నింగ్ ఇచ్చాడు. ఇక ఇప్పుడు వార్‌కు రెడీ అవుతున్నాడు. ఆయుధాలు మోహరిస్తున్నాడు. ఇప్పటికే పాకిస్తాన్ బలగాలను ఇరాక్ సరిహద్దుకు తరలించాడు. అమెరికా యుద్ధ విమానాలను రెడీ చేశాడు. తాజాగా అమెరికాకు చెందిన అబ్రహం లింకన్ వాహక నౌక ఇటీవల ఇక్కడికి చేరింది. దీనితో పాటు యూఎస్ఎస్ ఫ్రాంక్ ఈ. పీటర్సన్ జూనియర్, యూఎస్ఎస్ స్ప్రూయాన్స్ డెస్ట్రాయర్లు, యూఎస్ఎస్ మిషెల్ మార్ఫీ కూడా ఇరాన్‌కు తరలించాడు. పశ్చిమసియాలో మొన్నటిదాకా ఇజ్రాయిల్, పాలస్తీనా దేశాల మధ్య దాడులు కొనసాగేవి. ఈ రెండు దేశాల మధ్యలోకి ఇరాక్, సిరియా కూడా వచ్చాయి. దీంతో దాడులు మరింత పెరిగిపోయాయి. ఇప్పుడు అక్కడ పరిస్థితులు నెమ్మదిగా మారిపోతున్న వేళ.. పశ్చిమసియాలో మరోసారి యుద్ధ వాతావరణం ఏర్పడిందిఅమెరికాకు చెందిన యుద్ధ విమాన వాహన నౌక యుఎస్ఎస్ అబ్రహం లింకన్ పశ్చిమాసియా కు చేరుకోవడం కలకలాన్ని కలిగిస్తోంది. దీంతో ఇరాన్ పై అమెరికా దాడులు చేసే అవకాశం ఉందని ప్రచారం మొదలైంది. అబ్రహం లింకన్ యుద్ధ విమాన వాహక నౌక మాత్రమే కాకుండా, యూఎస్ఎస్ ఫ్రాంక్ ఈ పీటర్సన్ జూనియర్, యూఎస్ఎస్ స్ప్రూయాన్స్ డెస్ట్రాయర్లు, యూఎస్ఎస్ మిషెల్ మార్ఫీ వంటి యుద్ధ విమాన వాహక నౌకలు ఇరాన్ సరిహద్దుల్లోకి వెళ్లినట్టు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే అమెరికాకు చెందిన సెంట్రల్ కమాండ్ ఈ యుద్ధ విమాన వాహక నౌకలు అక్కడికి వచ్చాయని తెలిపింది. ఈ విమానాలు ఇరాన్ సరిహద్దుల్లోని అరేబియా సముద్రంలో ల్యాండ్ అవ్వలేదు. హిందూ సముద్రంలో అవి దిగడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇది మాత్రమే కాకుండా యుద్ధ విమానాలను, కార్గో విమానాలను ఈ ప్రాంతానికి తీసుకొస్తున్నట్టు తెలుస్తోంది. కొంతకాలంగా ఇరాన్ దేశంలో అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు ఆందోళనలు చేస్తున్నారు. ఘర్షణలో జరుగుతున్న నేపథ్యంలో వేరాదిమంది ఇప్పటికే చనిపోయారు. అక్కడి ఆందోళనలకు ట్రంప్ బాసటగా నిలిచారు. ఒకవేళ అక్కడి ప్రభుత్వం ఆందోళనకారులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటే మాత్రం తాము రంగంలోకి దిగుతామని ట్రంప్ హెచ్చరించారు. ట్రంప్ చేసిన వ్యాఖ్యల తర్వాత అమెరికా సైన్యం భారీగా ఇరాన్ దిశగా వెళ్లడం రకరకాల సంకేతాలు ఇస్తుంది. ట్రంప్ ఆదేశాలు ఇచ్చిన మరుక్షణంలోనే ఇరాన్ మీద అమెరికా దాడి చేసే అవకాశాలు తెలుస్తోంది. మరోవైపు అమెరికాతో ఇరాన్ చర్చలు జరిపే అవకాశం ఉందని అంతర్జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. చర్చలు ముందుకు సాగితే పరిణామాలు వేగంగా మారిపోతాయని అంతర్జాతీయ విశ్లేషకులు చెబుతున్నారు. యూఎస్ సెంట్రల్ కమాండ్ దీనిని నిర్ధారించింది. ప్రాంత స్థిరత్వం, భద్రతా కారణాల దృష్ట్యా ఈ చర్యలు తీసుకున్నామని తెలిపింది. ఈ నౌబల బృందం ఆరబియా సముద్రం సరిహద్దుల్లో మాత్రమే కాక, హిందూ మహాసముద్రంలో కూడా వెళ్లేందుకు సిద్ధమవుతోంది. ఫలితంగా, ప్రాంతంలో అమెరికా సైనికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. పెంటగాన్ ఇంకా ఎక్కువ ఫైటర్ జెట్‌లు, సైనిక కార్గో విమానాలను ఈ దిశలోకి తరలించే యోచనలో ఉంది. ఇరాన్‌లో పొలిటికల్ అస్థిరతలు, ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు జరుగుతున్నాయి. ఈ ఘటనల్లో వేల మంది మరణించినట్లు అంచనా. ఆందోళనలకు మద్దతుగా నిలబడిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రభుత్వం ఏమైనా కఠిన చర్యలు తీసుకుంటే జోక్యం చేసుకుంటామని హెచ్చరించారు. దీని ఫలితంగా భారీ సైనిక బలగాలను రెడీ చేస్తున్నామని ప్రకటించారు. ఇది రెండు దేశాల మధ్య ఉద్రిక్తాలను మరింత పెంచింది. ఒకవైపు యుద్ధ విమానాలు, నౌకలను మోహరిస్తున్న అమెరికా.. మరోవైపు ఇరాన్ చర్చలకు ముందుకు వస్తే తాము సిద్ధమని అమెరికా అధికారి తెలిపారు. వెనెజువెలాపై సైలెంట్ ఆపరేషన్ సక్సెస్ అయిన తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యుద్ధ కాంక్షతో రగిలిపోతున్నాడు. ఈ క్రమంలో ఇరాన్‌లో ఆర్థిక సంక్షోభంతో ప్రజలు నిరసనలు తెలుపుతున్నారు. దీనిని ఆసరాగా చేసుకుని ఇరాన్‌పై యుద్ధానికి సిద్ధమవుతున్నాడు. ఖమేనీ ప్రభుత్వాని మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు, ఈమేరకు హెచ్చరికల మీద హెచ్చరికలు చేస్తున్నాడు. దీంతో నిరసనకారులు కూడా అమెరికావైపు ఆశగా చూస్తున్నారు. గతంలో ఒకసారి దాడి చేసిన అమెరికా ఈసారి పూర్తిస్థాయి యుద్ధానికి సిద్ధమవుతోంది. అమెరికా అబ్రహం లింకన్ యుద్ధ నౌకను ఇరాన్ దిశగా పంపుతోంది. శుక్రవారానికి సిద్ధంగా ఉండాలని ఇరాన్ నౌకలను అడ్డుకోవాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఇజ్రాయెల్ దళాలు కూడా అలర్ట్‌లో ఉన్నాయి. దీంతో అమెరికా ఇరాన్ డోమ్ యాక్టివేట్ చేసి, ఎయిర్ స్ట్రైక్‌లకు సిద్ధపడుతోంది. అమెరికాతో కలిసి దాడికి ఇజ్రాయెల్ కూడా రెడీ అయింది. భూమిపై నుంచి దాడులు చేయకుండా ఎయిర్ స్ట్రైక్‌లు చేయాలని అమెరికా భావిస్తోంది. భూతల దాడులు చేస్తే ఐఆర్‌జీసీ అడ్డుకుంటుంది. అమెరికా సైనికులను చంపే ప్రమాదం ఉంది. అందుకే అమెరికా ఐఆర్‌జీసీని తీవ్రవాద సంస్థగా ప్రకటించింది. ప్రపంచ దేశాలతోనూ ప్రకటింపజేసి ఇరాన్‌పై దౌత్యపరమైన ఒత్తిడి పెంచింది. తాజా పరిణామాల నేపథ్యంలో చైనా సంచలన ప్రకటన చేసింది. ఇరాన్‌పై యుద్ధం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొనాల్సి ఉంటుందని హెచ్చరించింది. పాలస్తీన, గత ఇరాన్ దాడుల సమయంలో ఇలాంటి స్టేట్‌మెంట్‌లు జారీ చేసింది. అయినప్పటికీ, ఇరాన్‌కు సరైన మద్దతు ఇవ్వకుండా బెదిరింపులకు మాత్రమే దిగుతోంది. ఈ టెన్షన్ చమురు ధరలు, గ్లోబల్ ట్రేడ్‌ను ప్రభావితం చేస్తాయి. చైనా హెచ్చరిక అమెరికా వ్యూహాలను ప్రశ్నిస్తూ, మధ్యప్రాచ్య స్థిరత్వానికి సవాల్‌గా మారింది. దౌత్య ప్రయత్నాలు ఫలిస్తాయా అనేది ఆసక్తికరం.

# మీడియా నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

**- మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్**






**కుషాయిగూడ, మార్చి 14, (తెలంగాణ దిశ)** :కుషాయిగూడ బస్ స్టాప్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన మెట్రో ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యాలయాన్ని బొంతు శ్రీదేవి యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ సమాజానికి నిజమైన సమాచారాన్ని అందించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. అందుకే మీడియా ఎప్పుడూ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. రాజకీయాలకు మీడియాతో ప్రత్యక్ష సంబంధాలు ఉంటాయని, మీడియా సహకారంతోనే రాజకీయ నాయకుల ఎదుగుదల సాధ్యమవుతుందని అన్నారు. నగర అభివృద్ధిలో బొంతు కుటుంబం ప్రత్యేక పాత్ర పోషించిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, జర్నలిస్టులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెట్రో ఉదయం చైర్మన్ లక్ష్మీ నారాయణ యాదవ్,డిప్యూటీ చైర్మన్ సత్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ శ్రీహరి, చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ నాగిళ్ళ బాల్ రెడ్డి, కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ డిపో నుంచి కాశీ యాత్రకు ప్రత్యేక బస్సు



**కుషాయిగూడ, మార్చి 14, (తెలంగాణ దిశ)** :హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ ఆర్టీసీ) ఆధ్వర్యంలో కుషాయిగూడ డిపో నుండి భక్తుల కోసం కాశీ యాత్రకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యాత్రలో భాగంగా హైదరాబాద్ నుండి బయలుదేరే బస్సు ఉజ్జయిని మహంకాళి, ఓంకారేశ్వర్, శారద శక్తిపీఠం, అయోధ్య, ప్రయాగ్రాజ్, కాశీ వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శించనుంది. భక్తులకు ఒకే యాత్రలో అనేక పవిత్ర క్షేత్రాలను దర్శించుకునే అవకాశం కల్పించేందుకు ఈ ప్రత్యేక యాత్రను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక బస్సు మార్చి 28న సాయంత్రం 6 గంటలకు ఈసీఐఎల్ బస్టాండ్ నుండి బయలుదేరనుంది. ఈ యాత్రకు టికెట్ ధర రూ.8,000గా నిర్ణయించారు. యాత్రకు వెళ్లాలనుకునే భక్తులు ముందుగా తమ సీట్లను బుక్ చేసుకోవాలని అధికారులు సూచించారు. మరిన్ని వివరాల కోసం 9959226145, 9603549388 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# సాయిబాబా ఆలయంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**- రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్**





**కుత్బుల్లాపూర్, మార్చి 14, (తెలంగాణ దిశ)** :బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ లోని శ్రీ సాయిబాబా ఆలయం 9వ వార్షికోత్సవ కార్యక్రమంలో శనివారం అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ప్రశాంత జీవనం గడపాలని ఆయన ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి, కొలను జీవన్ రెడ్డి, సాయిరాజ్, ఎర్రోళ్ల విష్ణు, ఆలేటి శ్రీనివాస్, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, మైసి గారి శ్రీనివాస్, బాల బ్రహ్మచారి, శ్రీనివాస్, సుజాత యాదవ్, జ్యోతి, పెద్ద సంఖ్యలో స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# గుర్రాన్ని ఢీ కొట్టిన బైకర్ బైక్ చోదకుడి మృతి

**కుత్బుల్లాపూర్, మార్చి 14, (తెలంగాణ దిశ)** :బైక్ పై వెళుతున్న యువకుడు ఎదురుగా వచ్చిన గుర్రాన్ని బలంగా ఢీ కొట్టి కిందపడిపోవడంతో తీవ్ర గాయాలపాలై బైకర్ మృతి చెందాడు. జీడిమెట్ల పోలీసుల కథనం ప్రకారం సుభాష్ నగర్ చివరి బస్ స్టాప్ లో నివసించే లక్ష్మీకాంత్ ఖాటు (23) పశ్చిమ బెంగాల్ చెందిన వ్యక్తి. గత కొంతకాలంగా జీవనోపాధి నిమిత్తం సుభాష్ నగర్ కి వచ్చి స్థిరపడిన డెలివరీ బోయ్ గా పనిచేస్తున్నాడు. శనివారం ఉదయం 11:45 గంటలకు తన బైక్ పైసలు సూరారం వైపు నుండి షాపు నగర్ వైపు వెళ్తున్నాడు. మధ్యలో జీడిమెట్ల డిపో దాటిన అనంతరం ఎదురుగా గుర్రం ఎదురు రావడంతో బైకు ని కంట్రోల్ చేయలేక లక్ష్మీకాంత్ గుర్రాన్ని వేగంతో ఢీకొట్టాడు. సంఘటనలో లక్ష్మీకాంత్ కు తలకు, చెవులకు, దవడకు బలమైన గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న జీడిమెట్ల పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఆల్కాలాంబాకు ఘన స్వాగతం





**హైదరాబాద్,మార్చి 14 (తెలంగాణ దిశ):** మహిళా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఆల్కా లాంబా, జాతీయ ప్రధాన కార్యదర్శి కమలాక్షి లకు శనివారం శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. మహిళా కాంగ్రెస్ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ముఖ్యంగా మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, రైతుల సంక్షేమం వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారిస్తుందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్ష లాభాలను అందిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం చేపట్టిన పథకాలు, పేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపర్చే కార్యక్రమాలు, రైతులకు మద్దతుగా తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, మహిళల భద్రత, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి కార్యక్రమాలతో కాంగ్రెస్ పార్టీ మహిళలకు మరింత చేరువ అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై మహిళా కాంగ్రెస్ నాయకత్వం ప్రజల్లో అవగాహన కల్పిస్తుందని ఆమె తెలిపారు. అదే విధంగా నూతన అధ్యక్షురాలుగా ఎర్రబెల్లి స్వర్ణ బాధ్యతలు స్వీకరణతో తెలంగాణ మహిళా కాంగ్రెస్ కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మహిళల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని రాజనోళ్ల లక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మీడియా నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

## మెట్రో ఉదయం తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ప్రారంభం

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**







**కుషాయిగూడ, మార్చి 14, (తెలంగాణ దిశ):** మీడియా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం కుషాయిగూడలో మెట్రో ఉదయం తెలుగు, ఇంగ్లీష్ దినపత్రికల, మెట్రో ఉదయం టీవీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా పనిచేసే మీడియా సమాజంలోని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంతోనే మీడియాకు సరైన గుర్తింపు లభిస్తుందన్నారు. ఇందుకోసం కృషి చేస్తున్నా మెట్రో ఉదయం దినపత్రికల కృషి వెలకట్టలేనిదన్నారు. చర్లపల్లి మాజీ కార్పొరేటర్, జిహెచ్ఎంసి మాజీ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ మీడియాకు రాజకీయానికి ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయన్నారు. నగర అభివృద్ధిలో బొంతు కుటుంబంది ప్రత్యేక పాత్ర ఉందని చెప్పారు. మీడియా సహకారంతోనే రాజకీయ నాయకుల ఎదుగుదల సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, టిఆర్ పి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వద్దే జానయ్య యాదవ్, విశ్వబ్రాహ్మణ సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా కార్యదర్శి సుజాత, మెట్రో ఉదయం చైర్మన్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ చైర్మన్ సత్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ సిహెచ్. శ్రీహరి, మెట్రో ఉదయం గౌరవాధ్యక్షులు రామ్మూర్తి, భద్రయ్యచారి, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చర్లపల్లి డివిజన అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకటరెడ్డి, దిఆదర్శ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్, కాప్రాప్రెస్ క్లబ్ అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, సలహాదారులు బెలిదే అశోక్ గుప్తా, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు శనిగరం అశోక్, కోశాధికారి రామచంద్ర మూర్తి, సంయుక్త కార్యదర్శి డి. శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒంటెద్దు నరసింహ, మాజీ కోశాధికారి యాటరాజు, సభ్యులు గంగి కృష్ణ, టి. బాలకృష్ణ, బుడంపల్లి నిరంత గౌడ్, జర్నలిస్టులు ఎండి రియాజ్, ఎం. విష్ణు మోహన్, తదితరులు పాల్గొన్నారు.



# తులసి ఆకులతో కషాయం ఇలా తయారు చేసి తరచూ తాగండి..

## ఎన్నో వ్యాధులను తగ్గించుకోవచ్చు..



సీజన్లు మారినప్పుడు సహజంగానే చాలా మందికి దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తుంటాయి. కొందరు జ్వరంతో కూడా బాధపడుతుంటారు. అయితే రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటే ఇలాంటి చిన్నపాటి అనారోగ్య సమస్యలు రాకుండా ముందుగానే జాగ్రత్త పడవచ్చు. కరోనా సమయంలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిపై కోవిడ్ మహమ్మారి ఎలాంటి ప్రభావం చూపించిందో అందరికీ తెలిసిందే. కనుక ఎప్పుడైనా సరే ఇమ్యూనిటీ పవర్ అధికంగా ఉంటే రోగాలకు ఎలాంటి భయం చెందాల్సిన పనిలేదు. ఈ క్రమంలోనే రోగ నిరోధక శక్తిని పెంచే ఒక కషాయం గురించి ఇప్పుడు తెలుసుకుందాం. దీన్ని తయారు చేయడం చాలా సులభం. మన వంట ఇంట్లో లభించే పదార్థాలతోనే సహజసిద్ధంగా ఈ కషాయాన్ని తయారు చేసి తరచూ తాగవచ్చు. దీంతో ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. ఇక ఆ కషాయం ఎలా తయారు చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. తయారీ ఇలా..: నాలుగు గ్లాసుల నీటిలో అర టీస్పూన్ పసుపు, ఒక చిన్న దాల్చిన చెక్క ముక్క, నాలుగైదు తులసి ఆకులు, కొన్ని మిరియాలు, 2 లవంగాలు, కొద్దిగా వాము, యాలకులు వేసి ఆ నీటిని స్టవ్‌పై పెట్టి బాగా మరిగించాలి. నీరు 2 గ్లాసులు అయ్యే వరకు మరిగిస్తే చిక్కని కషాయం రెడీ అవుతుంది. దీన్ని రోజుకు ఒక కప్పు మోతాదులో తాగాలి. ఈ కషాయం చేయడం చాలా సులభం. ఒకసారి తయారు చేసి 4 రోజుల వరకు నిల్వ చేసి దాన్ని రోజూ కాస్త వేడి చేస్తూ తాగవచ్చు. ఇందులో వాడే పదార్థాలు అన్నీ సహజసిద్ధమైనవే. కనుక ఈ కషాయాన్ని తాగితే మనకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉండవు. ఈ కషాయాన్ని తాగితే అనేక ప్రయోజనాలు పొందవచ్చని ఆయుర్వేదం చెబుతోంది.

రోగ నిరోధక శక్తికి..: తులసి కషాయాన్ని తాగడం వల్ల శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా శరీరం పోరాటం చేస్తుంది. ముఖ్యంగా సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ సమస్యల నుంచి బాధపడుతున్న వారు ఇంగ్లిష్ మెడిసిన్లను వాడే బదులు ఈ కషాయాన్ని తయారు చేసి రోజుకు 2 సార్లు తాగితే ఫలితం ఉంటుంది. తులసి కషాయాన్ని సేవిస్తుంటే గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం పోతుంది. శ్వాస మార్గాల్లో ఉండే అడ్డంకి పోయి గాలి సరిగ్గా ఆడుతుంది. ఊపిరితిత్తుల వాపు తగ్గుతుంది. ఈ కషాయంలో విటమిన్లు ఎ, సి, కె అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. దీంతో రోగాల నుంచి రక్షణ లభిస్తుంది.

జీర్ణ సమస్యలకు..: తులసి కషాయాన్ని తాగడం వల్ల జీర్ణ వ్యవస్థకు సైతం ఎంతో మేలు జరుగుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆకలి పెరుగుతుంది. తులసి కషాయాన్ని తాగితే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఈ కషాయాన్ని తాగడం వల్ల శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గుతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఈ కషాయం ఎంతో మేలు చేస్తుంది. ఈ కషాయాన్ని తరచూ సేవిస్తుంటే నోట్లోని బ్యాక్టీరియా నశించి నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా తులసి కషాయంతో అనేక లాభాలను పొందవచ్చు.

# నెలసరి సరిగ్గా రాని మహిళలు ఈ డైట్‌ను ఫాలో అయితే మంచిది..

## సంతానం కలిగే అవకాశాలు పెరుగుతాయి..



పూర్వం స్త్రీలకు హార్మోన్ల సమస్యలు అంతగా ఉండేవి కావు. ఒక్కొక్కరు గంపెడు మంది పిల్లలను సహజసిద్ధంగా ప్రసవించేవారు. కానీ ఇప్పటి తరం వారు తీవ్రమైన హార్మోన్ల సమస్యలతో బాధపడుతున్నారు. నెలసరి సరిగ్గా రావడం లేదు. దీంతో సంతాన లోపం సమస్య మహిళల్లో పెరుగుతోంది. అలాగే చాలా లేటు వయస్సులో పెళ్లిళ్లు జరుగుతున్నాయి. దీనికి తోడు పని ఒత్తిడి, ఆహారం వంటి అనేక కారణాల వల్ల మహిళలలో హార్మోన్ల సమస్య ఏర్పడి నెలసరి సరిగ్గా రావడం లేదు. దీనికి తోడు పీసీవోడీ వంటి సమస్యలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఇవన్నీ సంతానం కలిగేందుకు అవరోధాలుగా నిలుస్తున్నాయి. దీని వల్ల చాలా మంది మహిళలు తమకు సంతానం కలగడం లేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. అయితే మహిళల్లో వచ్చే ఈ హార్మోన్ల సమస్యలకు అనేక కారణాలు ఉంటాయి.

**కారణాలు..:** ప్రస్తుతం చాలా మంది స్త్రీలకు థైరాయిడ్ సమస్య వస్తోంది. యుక్త వయస్సులో ఉన్న అమ్మాయిలు థైరాయిడ్ బారిన పడుతున్నారు. ఇది అలాగే కొనసాగుతుండడం వల్ల వారి సంతాన జీవితంపై ప్రభావం చూపిస్తోంది. దీంతో నెలసరి సరిగ్గా రావడం లేదు. అలాగే చాలా మంది ఆహారం, ఇతర కారణాల వల్ల అధిక బరువుతో బాధఫడుతున్నారు. ఇది కూడా హార్మోన్ల సమస్యకు కారణమవుతోంది. పీసీవోఎస్ ఉన్న మహిళల సంఖ్య కూడా పెరుగుతోంది. చాలా మంది మహిళలు పీసీవోఎస్ కారణంగా సంతానాన్ని పొందలేకపోతున్నారు. అయితే ఈ సమస్యలు ఉన్న మహిళలు కచ్చితంగా డాక్టర్‌ను సంప్రదించాలి. వారు తగు పరీక్షలు నిర్వహించి వ్యాధులను నిర్ధారించి అందుకు అనుగుణంగా మందులను రాస్తారు.

**ఆహారం ముఖ్యం..:**


వైద్యులు ఇచ్చిన మందులను క్రమం తప్పకుండా వాడడంతోపాటు ఆహారం విషయంలోనూ మహిళలు జాగ్రత్తలు పాటించాలి. కొవ్వు అధికంగా ఉండే ఆహారాలను, తియ్యని లేదా నూనె పదార్థాలను తినకూడదు. ఇవి బరువు పెరిగేలా చేస్తాయి.

దీంతో మందులను వాడి కూడా ప్రయోజనం ఉండదు. హార్మోన్ల సమస్యలు తగ్గవు. కనుక ఆహారం విషయంలో కచ్చితంగా నియమాలను పాటించాలి. అలాగే నెలసరి సరిగ్గా వచ్చేందుకు గాను అన్ని పోషకాలు కలిగిన ఆహారాలను తీసుకోవాలి. ముఖ్యంగా తాజా ఆకుకూరలను వారంలో కనీసం 3 సార్లు తినాలి. రోజూ ఏవైనా రెండు మూడు రకాల పండ్లను తింటుండాలి. తృణ ధాన్యాలు, చిరు ధాన్యాలను ఆహారంలో భాగం చేసుకోవాలి. చియా సీడ్స్, అవిసె గింజలు, గుమ్మడికాయ విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలతోపాటు బాదం, జీడిపప్పు, వాల్ నట్స్, పిస్తా వంటి గింజలను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవన్నీ మహిళల్లో నెలసరి సక్రమంగా వచ్చేలా చేస్తాయి. హార్మోన్ల సమస్యలను తగ్గిస్తాయి. దీంతో సంతానం కలిగే అవకాశాలు పెరుగుతాయి.

**శారీరక శ్రమ ఉండాలి..:**

పనిచేసే మహిళలు అయితే కచ్చితంగా శారీరక శ్రమ ఉండేలా చూసుకోవాలి. కచ్చితంగా రోజూ 30 నిమిషాల పాటు కనీసం వాకింగ్ అయినా చేయాలి. ఇంటి పట్టున ఉండే మహిళలు ఇంట్లో పని మనుషులను పెట్టుకోకుండా తమ పనులను తామే చేసుకుంటే మేలు. దీంతో చాలా వరకు శారీరక వ్యాయామం జరుగుతుంది. ఇది శరీరాన్ని ఫిట్‌గా ఉంచుతుంది. బరువు తగ్గేలా చేస్తుంది. అలాగే థైరాయిడ్ ఉన్న మహిళలు కచ్చితంగా రోజూ డాక్టర్ సూచించినట్లుగా మందులను వాడాలి. థైరాయిడ్ మెడిసిన్‌ను వాడడం ఎట్టి పరిస్థితిలోనూ ఆపకూడదు. డాక్టర్ చెబితే తప్ప ఆ మందులను వాడడం మానేయకూడదు. ఇలా అన్ని రకాల సూచనలు పాటిస్తూ డైట్‌ను ఫాలో అయితే కచ్చితంగా మహిళల్లో ఉండే హార్మోన్ల సమస్యలు తగ్గుతాయి. నెలసరి సరిగ్గా వస్తుంది. దీంతో సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి.

# ఆత్మవిశ్వాసమే అసలైన ఆస్తి..



ఆత్మవిశ్వాసం.. పిల్లలకు తల్లిదండ్రులు అందించాల్సిన అసలైన ఆస్తి. కాన్ఫిడెంట్‌గా ఉంటేనే.. వారి భవిష్యత్తు బాగుంటుంది. ఎలాంటి సవాళ్లు ఎదురైనా.. ధైర్యంగా ఎదుర్కొనే 'శక్తి' లభిస్తుంది. అయితే.. ఇది రాత్రికి రాత్రే వచ్చేదికాదనీ, తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటి నుంచే వారిపై వారికి నమ్మకాన్ని కలిగించాలని మానసిక నిపుణులు చెబుతున్నారు. వారిపై మీరు చూపించే ప్రేమ, విశ్వాసం, ఇంట్లో వారిని ఎలా చూసుకుంటున్నారు? అనే విషయాలే.. వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయనీ అంటున్నారు. చిన్నచిన్న విషయాల్లో.. నిర్ణయాలను పిల్లలకే వదిలేయండి. బయటికి వెళ్లేటప్పుడు ఏ డ్రెస్ వేసుకోవాలో.. సాయంత్రం స్నాక్స్ కోసం ఏం సిద్ధం చేయాలో.. వారినే నిర్ణయించుకోమని చెప్పండి. వారి నిర్ణయాలను గౌరవించండి. ఈ చిన్న అలవాటే.. పిల్లల్లో సొంతంగా ఆలోచించుకొనే సామర్థ్యాన్ని పెంచుతుంది. భవిష్యత్తులో పెద్దపెద్ద నిర్ణయాలు సులువుగా తీసుకోగలిగే విశ్వాసాన్ని అందిస్తుంది.

చదువుల్లోనైనా, ఆటల్లోనైనా ఫలితం ఎలా ఉన్నా.. పిల్లల ప్రయత్నాన్ని ప్రోత్సహించండి. వారు ఎంత శ్రమిస్తున్నారనేదే ముఖ్యమని గ్రహించండి. చదువుల్లో గ్రేడ్‌లు తెచ్చుకోవడం.. ఆటల్లో కప్పులు కొట్టేయడం మాత్రమే 'విజయం సాధించినట్టు' కాదన్న విషయం వారికి బాల్యం నుంచే నేర్పించండి. ఓడిపోయినప్పుడు కూడా వారి వెన్ను తట్టండి. ఇలాంటి ప్రోత్సాహం.. పిల్లల్లో సానుకూల మనస్తత్వాన్ని పెంచుతుంది. ఎలా గెలవాలో.. సమస్యలు ఎదురైతే ఎలా పోరాడాలో వారికి నేర్పుతుంది. ఎప్పుడూ పరిపూర్ణంగా ఉండలేమనే విషయాన్ని కూడా పిల్లలకు బోధపరుస్తుంది. పిల్లలు స్కూల్‌నుంచి వచ్చినప్పుడో.. మీరు ఆఫీస్‌నుంచి ఇంటికి వెళ్లినప్పుడో.. మీ చిన్నారులను దగ్గరికి తీసుకొని కౌగిలించుకోండి. దీనివల్ల వారు భావోద్వేగానికి లోనవుతారు. వారిలో ఆక్సిటోసిన్ హార్మోన్ స్థాయులు పెరుగుతాయి. వారి మానసిక స్థితిని మెరుగుపర్చడంలో ఇది సాయపడుతుంది. దాంతో పిల్లలు మానసికంగా మరింత బలంగా తయారవుతారు. రోజూ ఇలా చేయడం వల్ల పిల్లల్లో జీవితం పట్ల సానుకూల దృక్పథం పెరుగుతుంది. ఏ సందర్భంలోనైనా కుటుంబం తనకు అండగా ఉంటుందనే భరోసా కలుగుతుంది. ఇంట్లో సురక్షితంగా ఉన్నామని భావించే పిల్లలు.. మరింత ఆత్మవిశ్వాసంతో పెరుగుతారు. ఒక చిన్న అభినందన.. వారికి కొండంత ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది.

# ప్రకృతి అందించిన ఆరోగ్య ప్రదాయిని మందార..

## ఈ పువ్వుల్లో అడుగడుగునా ఔషధ గుణాలు..



మందార చెట్లు సహజంగానే మన అందరి ఇళ్లలోనూ ఉంటాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో దాదాపుగా ప్రతి ఇంట్లోనూ మందార మొక్క ఉంటుంది. ఇవి రంగు రంగుల పూలను పూస్తాయి. అయితే ఎరుపు రంగు రకానికి చెందిన ఒంటి రెక్క మందార పువ్వుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఈ పువ్వులను ఎండబెట్టి వాటిని నీటిలో వేసి మరిగించి డికాషన్‌లా తయారు చేసి తాగవచ్చు. అలాగే మందార ఆకులు కూడా ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మందార చెట్టు ఎల్లప్పుడూ పూలను పూస్తూనే ఉంటుంది. దీనికి పెద్దగా పోషణ కూడా అవసరం లేదు. తరచూ కొన్ని నీళ్లను పోస్తే చాలు, చెట్టు చక్కగా పెరుగుతుంది. ఈ చెట్లు మనకు ప్రతి సీజన్‌లోనూ పచ్చగానే కనిపిస్తుంటాయి. మందార పువ్వులను చూడగానే మనస్సుకు ఎంతోఆహ్లాదం కలుగుతుంది. మనస్సుకు ప్రశాంతత లభిస్తుంది. ఈ చెట్లను కుండీల్లో కూడా పెంచవచ్చు.

షుగర్, కొలెస్ట్రాల్ సమస్యలకు..: ఒంటి రెక్క ఎర్ర మందారం పువ్వులలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఆరోగ్యానికి ఈ పువ్వులు ఎంతో మేలు చేస్తాయి. మందారాలనే హైబిస్కస్ అని కూడా ఇంగ్లిష్‌లో పిలుస్తారు. మందార పువ్వులను కొందరు ఇతర పదార్థాలతో కలిపి తింటారు. ఈ పువ్వులను పలు ఔషధాల తయారీలలో, సౌందర్య సాధన ఉత్పత్తులలోనూ వాడుతారు. మనం ఆరోగ్యంగా ఉండేందుకు మందార ఎంతో మేలు చేస్తుందని ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు. మందార పువ్వులను యునాని మందుల్లో ఎక్కువగా ఉపయోగిస్తారు. ఈ పువ్వులు లేదా ఆకులతో డికాషన్ తయారు చేసి తాగితే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. షుగర్ ఉన్నవారికి ఈ పువ్వులు ఎంతో మేలు చేస్తాయి.

రోగ నిరోధక శక్తికి..: మందార పువ్వులలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో రక్తపోటు తగ్గుతుంది. హైబీపీ అదుపులో ఉంటుంది. మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధులు ఉన్నవారు, గొంతు సమస్యలు ఉన్నవారు మందార పువ్వులను ఔషధంగా ఉపయోగించవచ్చు. దీంతో ఆయా వ్యాధుల నుంచి విముక్తి లభిస్తుంది. మందార పువ్వుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. బ్యాక్టీరియా, వైరస్ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ఈ పువ్వుల్లో క్యాల్షియం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది ఎముక లను బలంగా మారుస్తుంది. దంతాలు దృఢంగా ఉండేలా చేస్తుంది.

గుండె ఆరోగ్యానికి..: మందార పువ్వుల్లో పీచు అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. జీర్ణక్రియ మెరుగు పడేలా చేస్తుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్ధకం ఉన్నవారు ఈ పువ్వులతో తయారు చేసిన టీని తాగితే ఎంతో మేలు జరుగుతుంది. ఆయా సమస్యలు తగ్గిపోతాయి. మందార పువ్వుల్లో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. ఈ పువ్వుల్లో నైట్రోజన్, ఫాస్ఫరస్, టెటరిక్ యాసిడ్, ఆక్సీలిక్ యాసిడ్ ఉంటాయి. ఇవి ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతా యి. మందార పువ్వుల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్ గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తాయి. మందార పువ్వులతో టీ తయారు చేసి తాగవచ్చు. లేదా ఈ పువ్వులను పొడిగా చేసి మీరు రోజూ తినే పదార్థాలపై చల్లి తినవచ్చు. ఇలా ఏ రకంగా తీసుకున్నా కూడా మందార పువ్వులతో అనేక లాభాలను పొందవచ్చు.

# పార్కిన్సన్స్ వ్యాధికి అసలు కారణమిదే..

- ఆస్ట్రేలియా పరిశోధనలో కీలక విషయాల వెల్లడి
- మెదడులోని రక్తనాళాల్లో మార్పులే వ్యాధి తీవ్రతకు కారణం
- ప్రోటీన్ల కంటే రక్తనాళాల పాత్రే ఎక్కువని గుర్తింపు
- ఈ ఆవిష్కరణతో కొత్త చికిత్సలకు మార్గం సుగమం



పార్కిన్సన్స్ వ్యాధిపై ఇప్పటివరకు ఉన్న అవగాహనను మార్చేసే కీలక ఆవిష్కరణను ఆస్ట్రేలియా పరిశోధకులు కనుగొన్నారు. ఈ వ్యాధి కారణంగా మెదడులోని రక్తనాళాల్లో తీవ్రమైన మార్పులు సంభవిస్తాయని, ఇదే వ్యాధి ముదరడానికి ప్రధాన కారణమని వారు తేల్చారు. ఈ పరిశోధన భవిష్యత్తులో పార్కిన్సన్స్‌కు కొత్త చికిత్సా మార్గాలను అందుబాటులోకి తెచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇప్పటివరకు పార్కిన్సన్స్‌కు మెదడులో ఆల్ఫా-సిన్యూక్లిన్ అనే ప్రోటీన్ పేరుకుపోవడమే కారణమని భావించేవారు. అయితే, ఆస్ట్రేలియాలోని న్యూరోసైన్స్ రీసెర్చ్ ఆస్ట్రేలియా సంస్థ తాజాగా విడుదల చేసిన ఒక ప్రకటన ప్రకారం, ప్రోటీన్ల కంటే మెదడులోని రక్తనాళాల్లో చోటుచేసుకునే మార్పులే వ్యాధి తీవ్రతలో కీలకపాత్ర పోషిస్తున్నాయని తేలింది. "సంప్రదాయకంగా పరిశోధకులు ప్రోటీన్లు, నరాల కణాల నష్టంపైనే దృష్టి పెట్టారు. కానీ, మేము మెదడులోని రక్తనాళాల వ్యవస్థపై దాని ప్రభావాన్ని చూపించగలిగాం" అని పరిశోధనలో కీలకపాత్ర పోషించిన డెర్యా డిక్ తెలిపారు. తమ అధ్యయనంలో మెదడులోని కొన్ని ప్రాంతాల్లో రక్తనాళాలు బలహీనపడటాన్ని, ముఖ్యంగా పనికిరాని రక్త కేశనాళికల అవశేషాలు (స్ట్రింగ్ వెస్సెల్స్) పెరగడాన్ని గుర్తించినట్లు డెర్యా వివరించారు.

# షుగర్ అదుపులో ఉండాలంటే ఈ ఆయుర్వేద చిట్కాలను పాటించండి..!



ప్రస్తుత తరుణంలో చాలా మంది డయాబెటిస్ బారిన పడుతున్నారు. చిన్న వయస్సులో ఉండే వారికి కూడా మధుమేహం వస్తోంది. ఇందుకు ప్రధాన కారణం అస్తవ్యస్తమైన జీవనశైలే అని చెప్పవచ్చు. సరైన ఆహారం తీసుకోకపోవడం, వేళ తప్పించి ఆలస్యంగా భోజనం చేయడం, రాత్రి పూట ఆలస్యంగా తినడం, జంక్ ఫుడ్‌ను ఎక్కువగా తినడంతోపాటు మద్యపానం, ధూమపానం, ఒత్తిడి వంటి కారణాల వల్ల కూడా డయాబెటిస్ వస్తోంది. ఈ క్రమంలోనే చాలా మంది టైప్ 2 డయాబెటిస్ బారిన పడుతున్నారు. అయితే టైప్ 1 డయాబెటిస్ అయితే కచ్చితంగా జీవితాంతం మందులను వాడాలి. కానీ టైప్ 2 డయాబెటిస్ అయితే ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటిస్తే టైప్ 2 డయాబెటిస్‌ను వెనక్కి మళ్లించవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. ఇందుకు గాను పలు చిట్కాలను కూడా పాటించాల్సి ఉంటుంది.

**దాల్చిన చెక్క, నేరేడు విత్తనాలు..:** డయాబెటిస్‌ను తగ్గించడంలో దాల్చిన చెక్క అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. కణాలు యాక్టివ్‌గా పనిచేస్తాయి. ఇన్సులిన్‌ను శోషించుకుంటాయి. దీంతో షుగర్ లెవల్స్ అదుపులోకి వస్తాయి. దాల్చిన చెక్కను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు 2 సార్లు తాగుతుండవచ్చు. అలాగే మీరు తినే ఆహారాలపై కాస్త దాల్చిన చెక్క పొడిని చల్లి తినవచ్చు. దాల్చిన చెక్క డయాబెటిస్‌ను అదుపు చేయడంలో అద్భుతంగా పనిచేస్తుంది. నేరేడు పండ్లు మనకు వేసవి సీజన్‌లో లభిస్తాయి. ఈ పండ్లను తినడం వల్ల కూడా షుగర్ కంట్రోల్ అవుతుంది. అయితే ఈ పండ్లకు చెందిన విత్తనాల పొడి మనకు మార్కెట్‌లో ఎప్పుడైనా లభిస్తుంది. ఈ పొడిని నీటిలో కలిపి రోజుకు 2 సార్లు తాగుతుంటే షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. డయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు నేరేడు పండ్ల విత్తనాలు ఒక వరం అనే చెప్పవచ్చు. ఇవి షుగర్‌ను సమర్థవంతంగా అదుపు చేస్తాయి. డయాబెటిస్ నియంత్రణలోకి రావాలంటే మెంతులను కూడా తీసుకోవచ్చు. రోజూ రాత్రి పూట నీటిలో ఒక టీస్పూన్ మెంతులను నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం ఆ మెంతులను తిని ఆ నీళ్లను తాగాలి. ఇలా రోజూ చేస్తుంటే కచ్చితంగా 2 వారాల్లో చెప్పుకోదగిన మార్పు కనిపిస్తుంది. డయాబెటిస్ బార్డర్ లైన్‌లో ఉన్నవారు ఈ చిట్కాలను పాటిస్తే మందులను వాడాల్సిన అవసరం రాదు.

# మా నిలయం.. ఓ గ్రంథాలయం




చాలామంది రిటైర్ అయ్యాక విశ్రాంతిని కోరుకుంటారు. కానీ, రిటైర్డ్‌లైఫ్‌ను సమాజానికి అంకితం చేశారు ఈ దంపతులు. ప్రభుత్వ ఉద్యోగానికి సిద్ధమవుతున్న గ్రామీణ యువత కోసం తమ నివాసాన్నే గ్రంథాలయంగా మార్చారు. నిరుద్యోగులకు బతుకుబాట చూపుతున్నారు. వారే ఖమ్మం పట్టణానికి చెందిన చావా దుర్గాభవాని, పారుపల్లి అజయ్‌కుమార్ దంపతులు. రూ.20 లక్షలు వెచ్చించి గ్రంథాలయం ఏర్పాటు చేసి, ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ఉద్యోగార్థులకు చుక్కానిగా నిలుస్తున్న ఈ దంపతులను జిందగీ పలకరించింది. ఆ విశేషాలే ఇవి.. తమ తండ్రులు ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులు కావడంతో వాళ్ల ప్రభావం ఈ ఇద్దరిపై పడింది. ఆ స్ఫూర్తితోనే టీచరు కొలువులు సాధించారు. అందుకే వారి జ్ఞాపకార్థంగా వారి పేర్లను తమ గ్రంథాలయానికి పెట్టుకున్నారు. పెద్ద రీడింగ్ హాల్‌కు అజయ్ కుమార్ తండ్రి పేరుతో 'పారుపల్లిసత్యనారాయణ పుస్తక పూదోట' అని,మినీ రీడింగ్ హాల్‌కు దుర్గా భవాని తండ్రి పేరైన 'చావా రామారావు' అని పేరు పెట్టి విజ్ఞానాన్ని అందిస్తున్నారు. పోటీపరీక్షలతోపాటు సాహితీ ప్రియుల కోసం వివిధ భాషలకు చెందిన గ్రంథాలను ఇక్కడ పొందుపరిచారు. 'ఇద్దరం గొప్పగా చదువుకున్నాం. మంచి ఉదోగ్యాల్లో స్థిరపడ్డాం! ఇక సమాజంతో మనకేంటి పని' అని ఏనాడూ అనుకోలేదు ఆ దంప తులు. ఉన్నతమైన ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి.. సమాజ నిర్మాణంలో తమవంతు పాత్ర పోషించారు అజయ్, దుర్గాభవాని. పదవీ విరమణ తర్వాత కూడా అదే లక్ష్యంతో ముందుకుసాగుతున్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన చావా దుర్గా భవానికి చదువంటే ఇష్టం. ఆమె తండ్రి ఉపాధ్యాయుడు కావడంతో కూతురును చక్కగా ప్రోత్సహిం చాడు. అలా కష్టపడి 1997లో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా కొలువు సాధించింది. అదే జిల్లాకు చెందిన పారుపల్లి అజయ్‌కుమార్ కూడా చదువులో మొదట్నుంచీ చురుకే! ఇంటర్ కాగానే టీటీసీ పూర్తిచేశారు. 1986లో ఎస్‌జీటీ టీచర్‌గా తన ప్రస్థానాన్ని మొదలు పెట్టారు. అజయ్, దుర్గ బంధువులు కావడంతో ఇద్దరికీ పెద్దలు పెండ్లి నిశ్చయం చేశారు.

అజయ్ ఉద్యోగం చేస్తూనే ఉన్నత చదువులు చదివి జూనియర్ కాలేజీ అధ్యాపకుడిగా పదోన్నతి పొందారు. అధ్యాపకుడిగా రిటైర్ అయ్యారు. తండ్రి ఉపాధ్యాయ వృత్తి చేస్తున్నా.. దుర్గాభవాని బాల్యంలో ఆటుపోట్లకు కొదువ లేదు. 'బతకలేక బడిపంతులు' అనే ఆ రోజుల్లో.. వాళ్ల కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు తరచూ సవాళ్లు విసిరేవి. కొత్త పుస్తకాలు కొనాలన్నా జేబులు తడుముకోవాల్సిన పరిస్థితులు ఉండేవి. సెకండ్ హ్యాండ్ పుస్తకాలు కొని చదువు వెళ్లదీసింది దుర్గా భవాని. మరోవైపు చిన్నప్పుడు అజయ్ కుమార్ పరిస్థితీ దాదాపు ఇంతే! ఇద్దరూ కష్టాలు చూసి పెరిగిన వాళ్లు కావడంతో, వృత్తిలో స్థిరపడిన తర్వాత కష్టాల్లో ఉన్న ఇతరులను ఆదుకోవడం తమ బాధ్యతగా భావించారు. ఉప్పు, పప్పు దానం చేసి గొప్పకు పోలేదు వాళ్లు. విద్యార్థులకు అండగా నిలిచారు. ఆర్థిక స్థోమత లేని విద్యార్థులకు, ఉద్యోగాన్వేషణలో ఉన్న యువతకు అండగా నిలవాలని భావించారు.

**రూ.20 లక్షలు వెచ్చించి..:** కుటుంబ బాధ్యతలు ఎన్ని ఉన్నా.. ఉన్నంతలో నలుగురికి సాయం చేస్తూ వచ్చారు. రిటైర్ అయ్యాక కూడా పనిచేస్తూనే ఉండాలనే ఆలోచన అజయ్‌ది. తాను రిటైర్ అవ్వగానే భార్యతో 'ఇకనుంచి ఈసామాజానికి మరింత సేవ చేయాలనుంది' అని తన మనసులో మాట చెప్పారు. అందుకు ఆమె కూడా అంగీకరించింది. ఇద్దరూ ఒక్కటిగా ఆలోచించి.. తమలాగా కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలనే వారికి చే యుతనివ్వాలని నిర్ణయానికి వచ్చారు. పదిమందికి డబ్బులివ్వడం తోనో, నాలుగు పుస్తకాలు కొనివ్వడంతోనో తమ బాధ్యత పూర్తవు తుందని అనుకోలేదు.తమ ఇంటినే గ్రంథాలయంగా మార్చారు. ఉద్యోగార్థులు, విద్యార్థులు తమ ఇంటికి వచ్చి కావాల్సినవి చదువుకునేలా ఏర్పాటు చేశారు. అలా వికసించిన విద్యావనమే 'పారుపల్లి సత్యనారాయణ పుస్తక పూదోట'. తమ ఇంట్లోని మొదటి అంతస్తు మొత్తాన్ని గ్రంథాలయంగా మార్చేశారు. రూ.20 లక్షలు వెచ్చించి.. మౌలిక వసతులు కల్పించడంతోపాటు పుస్తకాలు సమకూర్చారు.

అలా 2019లో గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ప్రతి రోజూ ఉదయం ఆరు గంటల నుంచి రాత్రి పది గంటల వరకు ఇది అందరికీ అందుబాటులో ఉంటుంది. లైబ్రరీ నిర్వహణ, కొత్త పుస్తకాలు తీసుకురావడం ఇవన్నీ అజయ్‌కుమార్ పనులు. యువతకు ఉద్యోగ నోటిఫికేషన్ల వివరాలు తెలియపరచడం, సిలబస్ వివరించ దం దుర్గాభవాని కర్తవ్యం. ఇలా ఇద్దరూ కలిసి తమ ఇంటిలో 8000కు పైగా పుస్తకాలను అందుబాటులో ఉంచి.. నిరుద్యోగులకు బాసటగా నిలుస్తున్నారు.

**ఎందరికో కొలువులు:** ఖమ్మం చుట్టుపక్కల గ్రామాల నుంచి పోటీపరీక్షలకు సిద్ధమయ్యే వారికి ఈ గ్రంథాలయం ఓ దేవాలయంతో సమానం. వేలకు వేలు కట్టి కోచింగ్ తీసుకోలేని వారికి ఉచితంగా పుస్తకాలిచ్చి ఉద్యోగం వచ్చేవరకు చదివిస్తున్నారు వీళ్లు. దూరప్రాంతాలకు చెందినవాళ్లు సైతం టౌన్‌లోనే రూమ్ అద్దెకు తీసుకొని నిత్యం ఈ గ్రంథాలయానికి వచ్చి తమ ప్రిపరేషన్ కొనసాగిస్తున్నారు. ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటివరకు ఇక్కడ చదువుకున్నవాళ్లలో 15 మంది పోలీసు ఉద్యోగాలు, 25 మంది టీచర్ కొలువులు సాధించడంతోపాటు పలువురు నేవీ, ఆర్మీ, రైల్వే లాంటి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. గ్రంథాలయ నిర్వహణకు గానూ ప్రతి నెలా రూ.25 వేలకుపైగా సొంత నిధులు ఖర్చుచేస్తున్నారు అజయ్, దుర్గాభవాని దంపతులు.



భవిష్యత్తులో మరిన్ని సేవలు..:

ప్రతిపనిలో కూడా జవాబుదారీగా ఉండాలనే ఆలోచనతో వాళ్ల సన్నిహితులతో కమిటీ ఒకటి వేసుకున్నారు. ఇక్కడ చదువుకొని ఉద్యోగాలు సాధించిన వాళ్లు ఎంతో కొంత డొనేషన్ రూపంలో పంపుతుంటారు. ఆ డబ్బుతో పుస్తకాలు కొంటుంటారు. ప్రస్తుతం దుర్గాభవాని ఖమ్మం పట్టణంలోనే ప్రభుత్వ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. లైబ్రరీ నిర్వహణలో ఇద్దరూ తలమునకలుగా ఉంటారు. భవిష్యత్తులో గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి పరచాలని భావిస్తున్నారు. ఫ్యాకల్టీని ఏర్పాటు చేసి ఉద్యోగార్థులకు ఉచిత తరగతులు నిర్వహించాలనే తలంపుతో ఉన్నారు. సర్కారు కొలువు సాధించడానికి గ్రామీణ విద్యార్థులకు తోడ్పాటు అందివ్వడమే తమ లక్ష్యం అని చెబుతున్న అజయ్, దుర్గాభవాని దంపతులకు మనమూ హ్యాట్సాఫ్ చెబుదాం!



# తగ్గిన భూముల ధరలు...

## కొనేందుకు 'నో' చెబుతున్న రియల్టర్లు..

**నిజామాబాద్,తెలంగాణ దిశ :** కామారెడ్డి జిల్లాలో 'భూమ్' దందా ఒక్కసారిగా విలవిలా పడింది. ఏడాది క్రితం అత్యధిక ధరలతో అమ్ముడుపోయిన భూముల అమాంతంగా పడిపోవడంతో రియల్ వ్యాపారులు ఆర్థికంగా చతికిలబడ్డారు. మధ్యవర్తితంగా కొనుగోలు చేసిన భూములు అమ్ముడుపోకపోవడంతో తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. ఏడాది క్రితం కోట్ల లోపలికిన భూముల ధర ప్రస్తుతం 40 శాతానికి తగ్గిపోవడంతో అనుకోవాలంటే అసలుకే నష్టం వస్తుందన్న ఆందోళన కలుగుతోంది.వ్యవసాయ భూములే కాకుండా ప్లాట్ల ధరలు కూడా తగ్గుముఖం పట్టడంతో రియల్ వ్యాపారులు తమ దందాను మూసుకునే పరిస్థితి ఏర్పడింది. మరి కొందరు వ్యాపారులైతే వడ్డీలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. గతంలో జోరుగా సాగిన భూమ్ దందాతో ఆర్థికంగా బాగా స్థిరపడ్డ వ్యాపారులు తాజా పరిస్థితులతో కూడబెట్టుకున్న సొమ్మును వదులు కునే దుస్థితి ఏర్పడింది.టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు భూముల ధరలు అమాంతంగా ఆకాశానంటాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భూముల ధరలపై తీవ్ర ప్రభావం పడింది. ధరలు తగ్గుముఖం పట్టడంతో భూములు ప్లాట్లు అమ్ముకునేవారు ముందుకు రాకపోవడంతో రియల్ వ్యాపారానికి బ్రేక్ పడింది.కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు బాన్సువాడ ఎల్లారెడ్డి పిట్లం బీర్కూర్ మదనూర్ జుక్కల్ ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. ఎకరం భూమి కోటి రూపాయలకు పైగా ధర పలుకుతుంది. ప్లాట్ల ధరలైతే గజానికి పదివేల నుండి 25 వేల రూపాయల వరకు ధర పలుకుతుంది. రోడ్ సైడ్ ప్లాట్ లకు ధర ఊహించే విధంగా పెంచేస్తున్నారు. పట్టణాలు మండల కేంద్రాలు ది నదినాభివృద్ధి చెందడంతో స్థలం ధరలు కూడా అడ్డగోలుగా పెరుగుతూ వస్తున్నాయి.ఆర్థికంగా పరిపుష్టి ఉంటే తప్ప వ్యవసాయ భూములు, ప్లాట్లు కొనుగోలు చేసే పరిస్థితి లేదు. మరికొన్ని చోట్ల గతంలో ఉన్న ధరలు ప్రస్తుతం కనిపించడం లేదు. ఒక్కసారిగా భూముల ధరలు పడిపోవడంతో అక్కడి వాసులు జాగల నమ్ముకోవాలంటేనే వెనుకడుగు వేస్తున్నారు. పట్టణాల



వైశాల్యం పెరుగుతుం డడం సమీప గ్రామాలను పట్టణంలో చేర్చడంతో జాగా ధర లక్షల నుండి కోట్లలోకి పెరిగి పోయింది. జిల్లాలో ఎల్లారెడ్డి బాన్సువాడ మున్సిపాలిటీగా మారడంతో భూముల ధరలపై ప్రభావం పడింది.ఫలితంగా భూముల అమ్మకాలు కొనుగోలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. పదిమంది కలిసి రియల్ వ్యాపారంలో పెట్టుబడులు పెట్టేవారు. భూములను ప్లాట్లను కొనుగోలు చేసేటప్పుడు నామమాత్రంగా అడ్వాన్సులు చెల్లించి అట్టి వాటిని అధిక ధరలకు అమ్ముకొని సొమ్ము చేసుకునేవారు. వచ్చిన లాభాన్ని పదిమంది సమానంగా పంచుకునే పరిస్థితి ఉండేది. దీంతో రియల్ వ్యాపారం కొంతకాలం వరకు దండిగా నడిచింది. భూముల ధరలు ఆకాశాన్ని అంటడంతో విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న కొనుగోలు చేసేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో మిన్నకుండు పోవాల్సి వస్తుంది.రియల్ దందాకు అడ్డు కట్టబడడంతో వ్యాపారాన్ని మానుకొని పరిస్థితి నెలకొందని పలువురు రియల్ వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. పలుచోట్ల కొనుగోలు చేసిన భూములు ప్లాట్లు కూడా అమ్ముడుపోకపోవడంతో చేసిన అప్పులకు వడ్డీలు తడిసీమొపై రియల్ వ్యాపారులు ముఖం చాటిసి పరిస్థితి కూడా నెలకొంది. మరికొందరైతే ఈ దందాలో ఇరుక్కుపోయి అరసత్వంగా వచ్చిన భూములు జాగాలను కూడా అమ్ముకొని అప్పులు కట్టే పరిస్థితి కూడా దాపరించింది.రియల్ వ్యాపారం కుదరవడంతో రిజిస్ట్రేషన్లు సైతం తగు ముఖం పట్టాయి. భూముల కొనుగోలు అమ్మకాలు లేకపోవడంతో రియల్ వ్యాపారులతో సందడిగా కనిపించే రిజిస్ట్రేషన్ ఆఫీసులు వేలవేల బోతున్నాయి. రియల్ వ్యాపారం జోరుగా సాగే రోజుల్లో కార్యాలయాలు కిక్కిరిసి కనిపించేవి. రిజిస్ట్రేషన్‌ల కోసం క్రయవిక్రియ దారులు కార్యాలయాల ముందు పడిగాపులు కాచి స్థితి ఉండేది. ప్రస్తుతం భూము లు ధరల ప్రభావం పడడంతో సామాన్యులు కొనుగోలు చేసేందుకు జంకుతుండడంతో రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు బిజీ తగ్గింది.జరుగుతున్న క్రయవిక్రయాలకు కొన్ని మాత్రమే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని చెబుతున్నారు. ఇంతకుముందు 50 కి పైగా రిజిస్ట్రేషన్లు జరిగేవని, పది రిజిస్ట్రేషన్లు జరగాలంటేనే కష్టంగా ఉన్నట్లు వాపోతున్నారు. డాక్యుమెంటరీ ఫీజు, రిజిస్ట్రేషన్ ఫీజు తో కలిపి భారీగానే సొమ్ము సమకూరేది. అత్యధికంగా రెవిన్యూ అందించే శాఖ కార్యకలాపాలు తగ్గుముఖం పట్టడంతో ప్రభుత్వానికి, భారీగానే గండి పడుతుంది.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## ఎక్సైజ్ ఎస్సై రాకేష్ కుమార్



కమాన్ పూర్: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మంథని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సిఐ ఏ రాకేష్ కుమార్ అన్నారు. కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాల మరియు గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాలపై అవగాహన విద్యార్థులకు నిర్వహించారు. నేడు 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల లోపు విద్యార్థులు యువకులు డ్రగ్స్ కు ఆకర్షితులయ్యే అవకాశం ఉందని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. డ్రగ్స్ వ్యసనం అనేది మన జీవితాన్ని నాశనం చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు అటువంటి అలవాటులకు పోకుండా శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ముఖ్యంగా మన ఆరోగ్యాన్ని,మానసికంగా ఎన్నో అనర్థాలు వస్తాయని పేర్కొన్నారు. మద్యానికి దూరంగా ఉండాలని గంజాయి వంటి వాటి జోలికి పోకూడదని పేర్కొన్నారు. గంజాయి అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని దీంతో జెల్ జీవితాలు గడపాల్సి వస్తుందని పేర్కొన్నారు. డ్రగ్స్ కేసులో పట్టుబడిన వారికి సుమారు 10 సంవత్సరాల నుండి 20 సంవత్సరాలు జైలు శిక్ష రెండు లక్షల రూపాయలు జరిమానా విధించడం అవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ సాయికుమార్ డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ ఎస్ ఐ కే పావని మరియు కళాశాల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# స్వల్పంగా తగ్గిన బంగారం,వెండి ధరలు



న్యూఢిల్లీ: అమెరికా కరెన్సీ డాలర్ బలపడుతున్న నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా బంగారం ధరలు స్వల్పంగా దిగొచ్చాయి. భారత్‌లో కూడా బంగారం ధర చెప్పుకోదగ్గ స్థాయిలో తగ్గింది. పెళ్లిళ్ల సీజన్ కొనసాగుతున్నా కూడా రేట్స్‌లో కోత పడింది. దేశంలో ఉదయం సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ. 1,25,120. నిన్నటి ధరతో పోలిస్తే రూ.463 మేర తగ్గింది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర కూడా నిన్నటితో పోలిస్తే రూ.650 మేర తగ్గి రూ.1,14, 690కు చేరుకుంది. వెండి ధరల్లో కూడా తగ్గుదల కనిపించింది. సోమవారం నాటి ధరతో పోలిస్తే ప్రస్తుతం వెండి రేటు రూ. వెయ్యి మేర తగ్గి రూ.1,62,900కు చేరింది. డాలర్ బలపడటంతో బంగారానికి డిమాండ్ కాస్త తగ్గిందని నిపుణులు చెబుతున్నారు. డాలర్ సూచీ ప్రస్తుతం 100 మార్కుకు పైనే కదలాడుతోంది. గత ఆరు నెలల్లో ఇదే అత్యధికం. దీంతో ఇన్వెస్టర్లకు కమోడిటీ మార్కెట్‌పై ఆసక్తి తగ్గింది. ఈ నేపథ్యంలో వచ్చే నెలలో జరగనున్న అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశాలపైనే అందరి దృష్టి నెలకొంది. ఈసారి అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత విధించే అవకాశం 70 శాతంగా ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదే జరిగితే సురక్షిత పెట్టుబడి సాధనమైన పసిడికి మళ్లీ డిమాండ్ పెరిగి ధరలకు రెక్కలొచ్చే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# సిటీ బస్సులకు హైడ్రాలిక్ డోర్స్...

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** బస్సుల్లో ఫుట్‌బోర్డు ప్రయాణాలకు చెక్ పెట్టేందుకు టీజీఎస్ఆర్టీసీ కొత్త ఎలక్ట్రిక్ బస్సుల్లో హైడ్రాలిక్ ఆటోమేటిక్ డోర్లు తెచ్చింది. బస్సు ఆగితేనే డోర్లు తెరుచుకుంటాయి, కదులుతుంటే ఆటోమేటిక్‌గా మూసుకుంటాయి. ముఖ్యంగా విద్యార్థుల భద్రత కోసం ఈ వినూత్న మార్పులు చేశారు. ఈ కొత్త బస్సులు ప్రమాదాలను తగ్గించి, ప్రయాణాన్ని సురక్షితంగా మారుస్తాయని అధికారులు ఆశిస్తున్నారు. హైలైట్:ఫుట్‌బోర్డు ప్రయాణాలు, ప్రమాదాలకు చెక్బస్సుల్లో ఫుట్‌బోర్డు ప్రయాణాలు, కదులుతున్న బస్సుల నుంచి దిగడం వంటి ప్రమాదకర విన్యాసాలకు అడ్డుకట్ట వేసేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వినూత్న మార్పులు చేపట్టింది. ప్రయాణికుల, ముఖ్యంగా విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని కొత్తగా ప్రవేశపెడుతున్న ఎలక్ట్రిక్ బస్సుల్లో అత్యాధునిక హైడ్రాలిక్ ఆటోమెటిక్ డోర్ వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. స్టేజీ వద్ద బస్సు పూర్తిగా ఆగినప్పుడు మాత్రమే ఈ డోర్లు తెరుచుకుంటాయి. బస్సు కదులుతున్నప్పుడు లేదా వేగంగా ఉన్నప్పుడు ఇవి ఆటోమెటిక్‌గా మూసుకుని లాక్



అవుతాయి. దీనివల్ల ప్రయాణికులు పరిగెత్తుకుంటూ వచ్చి బస్సు ఎక్కడం, కదులుతున్న బస్సు నుంచి దిగిపోవడం లేదా ఫుట్‌బోర్డుపై వేలాడటం కుదరదు. ఈ వ్యవస్థ విమానాశ్రయ బస్సులు (ఏసీ ఇంద్ర), హైఎండ్ డీలక్స్ బస్సుల్లో ఉండే సాంకేతికత తరహాలో పనిచేస్తుంది. యినగరంలో జరిగిన ప్రమాదాలపై ఆర్టీసీ అధికారులు లోతుగా అధ్యయనం చేశారు. ఎక్కువ ప్రమాదాలు ఫుట్‌బోర్డు ప్రయాణాల వల్లే జరుగుతున్నాయని గుర్తించిన అధికారులు, ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న మార్గాలపై దృష్టి సారించారు.

# డ్రోన్ హబ్ గా కర్నూలు!




కర్నూలు,తెలంగాణ దిశ :కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులో 300 ఎకరాల్లో ఈ డ్రోన్ హబ్ ఏర్పాటు కానుంది. ఇక్కడ విమానశ్రయం, ఫ్లై జోన్ ఉండటం కారణంగానే ప్రభుత్వం ఓర్వకల్లులో ఈ హబ్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. అయితే, అందరూ అనుకున్నట్లు ఇది కేవలం డ్రోన్ తయారీ కేంద్రం కాదు. ఇది డ్రోన్‌కు సంబంధించి అన్ని విషయాలకు సమగ్ర కేంద్రంగా నిలవనుంది. ఈ హబ్‌లోనే తయారు చేస్తారు. తయారు చేసిన డ్రోన్లను అన్ని విధాలా పరీక్షించే సదుపాయాలు కల్పిస్తారు. అంతే కాకుండా, వివిధ రకాల సాంకేతికతలను కలబోసి కొత్త తరం డ్రోన్ల తయారీ కోసం పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రాలను ఈ డ్రోన్ హబ్‌లో ఏర్పాటు చేస్తారు. దీంతో పాటు డ్రోన్ల మరమ్మతులు స్టేషన్స్ ఉంటాయి. ఇక డ్రోన్లకు అవసరమైన సర్టిఫికేషన్ (ధృవీకరణ) వంటి సదుపాయాలన్నీ ఇక్కడ లభిస్తాయి. ఒక్క మాటలో చెప్పాలంటే, ఎండ్ టు ఎండ్ సొల్యూషన్స్ అందించడమే ఈ డ్రోన్ హబ్ ముఖ్య లక్ష్యం. కర్నూలులోని ఓర్వకల్లులో ఏర్పాటు చేసే డ్రోన్ హబ్‌కు ఉన్న మరో ప్రత్యేకత ఏమిటంటే, ప్రపంచంలోనే అతిపెద్ద కామన్ డ్రోన్ టెస్టింగ్ ఫెసిలిటీని ఏర్పాటు చేయనున్నారు. ఇది తయారయిన డ్రోన్ల నాణ్యతకు హామీకి, సరికొత్త ఆవిష్కరణలకు కేంద్రంగా మారుతుంది. ఇక్కడ డ్రోన్లను తయారు చేయడమే కాదు. వీటిని ఆపరేట్ చేసే డ్రోన్ పైలట్‌లు, టెక్నీషియన్లు, ఇంజనీర్లను తయారు చేయడానికి శిక్షణా అకాడమీలు, నైపుణ్యాభివృద్ధి సంస్థలు నెలకొల్పుతారు. దీని ద్వారా పెద్ద ఎత్తున యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఓర్వకల్లు ప్రాంతం కర్నూలు విమానాశ్రయం, జాతీయ రహదారులకు అనుకూలంగా ఉండటమే కాకుండా, హైదరాబాద్–బెంగళూరు వంటి ప్రధాన నగరాలకు దగ్గరగా ఉండటం వల్ల ఈ ప్రాంతం పారిశ్రామికంగా అనుకూలంగా ఉంటుంది. డ్రోన్ హబ్ ఏర్పాటుతో ఈ ప్రాంత రూపురేఖలే మారిపోనున్నాయి. కర్నూలులో ఈ డ్రోన్ హబ్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ఈ రంగంలో భారీగా పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలవుతుంది. అయితే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన డ్రోన్ పాలసీ ద్వారా సుమారు వేయి కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకుంది. రానున్న ఐదేళ్లలో దాదాపు 3 వేల కోట్ల రాబడి వస్తుందని అంచనా. అయితే, ఈ డ్రోన్ సిటీలో ఇప్పటికే డ్రోన్ రంగంలో మంచి పేరున్న సంస్థ గరుడ ఏరోస్పేస్ వంద కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. డ్రోన్ల తయారీ, మరమ్మతులకు సంబంధించిన డ్రోన్–యాజ్–ఎ–సర్వీస్ అందించే అనేక దేశీయ, విదేశీ కంపెనీలను ఆకర్షించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ప్రకటిస్తోంది. దీంతో అనేక దేశీయ, అంతర్జాతీయ సంస్థలు తమ పెట్టుబడులను ఈ డ్రోన్ సిటీలో పెట్టేందుకు చర్చలు ప్రారంభించాయి. డ్రోన్ హబ్ ద్వారా భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తోంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగానూ 40 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించవచ్చని అంచనా వేస్తున్నారు. అంతే కాకుండా, ఇక్కడ ఏర్పాటు చేసే నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా 25 వేల మందికి డ్రోన్ పైలట్‌లుగా శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీంతో పెద్ద ఎత్తున యువతకు ఉపాధి లభిస్తుందని ఈ రంగంలోని నిపుణులు చెబుతున్నారు.

# డెలివరీ బాయ్స్ స్థానంలో డ్రోన్లు..

## గిగ్ వర్కర్స్‌పై ఏఐ పిడుగు!

## లక్షల మంది వీధిన పడే ప్రమాదం



న్యూఢిల్లీ: కృత్రిమ మేధస్సు నిపుణులైన ఉద్యోగులకు ప్రత్యామ్నాయంగా మాత్రమే కాకుండా సాధారణ ఉద్యోగుల ఉసురు తీసేందుకు సైతం సిద్ధమవుతున్నది. అనేక సాఫ్ట్‌వేర్ సంస్థలలో నిపుణులైన సిబ్బందికి ప్రత్యామ్నాయంగా ఇప్పటికే అనేక రంగాలను ఆక్రమిస్తున్న ఏఐ.. త్వరలో డెలివరీ బాయ్స్ స్థానాన్ని కూడా ఆక్ర మించనున్నది. అమెజాన్, జెప్టో, బ్లింకిట్, డిస్ట్రిక్ట్, స్విగ్గీ, జొమాటో వంటి డెలివరీ సంస్థలు.. మనం ఆర్డర్ చేసిన వస్తువులను 10 నిమిషాల్లో మన ఇంటి ముందుకు తెస్తున్నాయి. ఇందుకోసం ఆయా సంస్థలు డెలివరీ బాయ్స్‌ను వినియోగిస్తున్నాయి. కాగా.. ఈ డెలివరీ బాయ్స్ స్థానాన్ని త్వరలో డ్రోన్లు ఆక్రమించనున్నాయి. ఇదే జరిగితే ఈ వృత్తిపై ఆధారపడి ఉపాధి పొందుతున్న కొన్ని లక్షల మంది వీధిన పడే ప్రమాదం పొంచి ఉన్నది. ఇప్పటికే గుర్గావ్, బెంగళూరు వంటి నగరాల్లో వస్తువుల బట్వాడాకు పలు సంస్థలు డ్రోన్లనే వినియోగిస్తున్నాయి. ఉద్యోగులతో పోల్చుకుంటే అత్యంత వేగంగా, అతి తక్కువ ఖర్చుతో డ్రోన్లు పనిచేస్తున్నాయి. అమెజాన్ సంస్థ అమెరికాలోని తన గోదాములలో ఇప్పటికే ఉద్యోగులను తొలగించి వారి స్థానంలో ఏఐతో పనిచేసే రోబోలను ప్రవేశపెట్టింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం ఈ యాంత్రీకరణకు మద్దతునిస్తున్నాయి.

ఉద్యోగ భద్రత లేదు..: డెలివరీ బాయ్స్‌గా పనిచేస్తున్న వారికి ఇప్పటికే ఎటువంటి ఉద్యోగ, ఆరోగ్య భద్రత లేదు, పీఎఫ్ సదుపాయం లేదు. పని మానేసిన రోజున ఎటువంటి బెనిఫి ట్స్ చేతికందవు. రోజుకు12నుంచి 15 గంటలు పని చేస్తున్నా వారికి ఉద్యోగ భద్రత లేదు. ఒక్కరోజు పనికి వెళ్లకపోతే.. ఆ రోజుకు ఎటువంటి భత్యం అందదు. ప్రభుత్వ పథకాలు తెలియవు: దేశంలో కోటిమం దికిపైగా ఉన్న గిగ్ వర్కర్లకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొన్ని సదుపాయాలను ప్రకటించింది. ఈ–శ్రమ్ పోర్టల్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ సూచి ంచింది. అలా నమోదైన వారికి ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన సదుపాయాలను కల్పిస్తామని తెలిపింది. అయితే వీటి గురించి చాలామంది గిగ్ వర్కర్లకు తెలియదని గిగ్ వర్కర్స్ యూనియన్ సమన్వయకర్త నిర్మల్ గొరానా చెప్పారు. వారు తమ రోజువారీ ఉపాధిపైనే దృష్టి కేంద్రీకరిస్తారని ప్రభుత్వ పథకాల గురించి వారికి తెలియదని అన్నారు. వారు పనిచేస్తున్న కంపెనీ వారిని రోడ్డున పడేస్తే,పరిహారం అడిగే హక్కు కూడా వారికి లేదని చెప్పారు.

# బెంగళూరులో దారుణం


# వైద్యం పేరుతో యువతిపై డాక్టర్ లైంగిక వేధింపులు

- పరీక్ష పేరుతో అరగంట పాటు నరకం చూపించిన వైద్యుడు
- క్లినిక్ ముందు బాధితురాలి కుటుంబం ఆందోళన
- డాక్టర్‌ను అరెస్ట్ చేసి కస్టడీకి తరలించిన పోలీసులు
- అపార్థం చేసుకున్నారంటూ ఆరోపణలు ఖండించిన నిందితుడు



బెంగళూరు,తెలంగాణ దిశ : వైద్యుడి చేతిలో ఓ యువతి లైంగిక వేధింపులకు గురైన దారుణ ఘటన బెంగళూరులో వెలుగుచూసింది. చర్మవ్యా ధికి చికిత్స కోసం తన క్లినిక్‌కు వచ్చిన 21 ఏళ్ల యువతి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఆరోపణలపై పోలీసులు 56 ఏళ్ల డెర్మటాలజిస్ట్ డాక్టర్ ప్రవీణ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఆయన జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. పోలీసుల కథనం ప్రకారం.. బాధితురాలు శనివారం సాయంత్రం డాక్టర్ ప్రవీణ్ ప్రైవేట్ క్లినిక్‌కు వెళ్లింది. సాధారణంగా ఆమె తన తండ్రితో కలిసి క్లినిక్‌కు వస్తుంటుంది, కానీ ఆ రోజు ఆయనకు వీలు కాలేదు. యువతి ఒంటరిగా రావడాన్ని అదునుగా తీసుకున్న డాక్టర్ పరీక్ష పేరుతో ఆమెను అరగంట పాటు లైంగికంగా వేధించినట్టు బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. చర్మ ఇన్ఫెక్షన్‌ను పరిశీలించే నెపంతో తనను అసభ్యంగా తాకాడని, బలవంతంగా కౌగిలించుకుని చాలాసార్లు ముద్దు పెట్టాడని ఆమె ఆరోపించింది. ఆమె ప్రతిఘటించినా వినకుండా, పరీక్షలో భాగంగా దుస్తులు విప్పమని బలవంతం చేశాడని తెలిపింది. అంతటితో ఆగకుండా, ఇద్దరూ కలిసి హోటల్ రూమ్‌లో గడుపు దామంటూ అసభ్యకరమైన ప్రతిపాదన కూడా చేసినట్టు యువతి పోలీసులకు వివరించింది. ఈ విషయం తెలుసుకున్న బాధితురాలి కుటుంబ సభ్యులు, స్థానికులు క్లినిక్ వద్దకు చేరుకుని పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న అశోక్ నగర్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, డాక్టర్ ప్రవీణ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అయితే, డాక్టర్ ప్రవీణ్ తనపై వచ్చిన ఆరోపణలను ఖండించారు. తాను కేవలం వైద్య పరీక్ష మాత్రమే చేశానని, యువతి తన చర్యలను అపార్థం చేసుకుందని వాదించారు. పోలీసులు ఆయనపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్లు 75, 79 కింద కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం జ్యుడీషియల్ కస్టడీకి పంపింది.


# పర్యాటకం పగటి కలేనా?



నిర్మల్,తెలంగాణ దిశ : కాశ్మీర్ వెళ్లే పనిలేదు.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విస్తరిం చి ఉన్న సహ్యాద్రి పర్వత శ్రేణులను చుట్టి వస్తే చాలు.! అంటూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అనేక పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేసేందుకు పాలకులు ఇస్తున్న హామీలు పగటి కలలుగానే మిగిలిపోతు న్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అంటేనే సమైక్య ఆంధ్రప్రదేశ్ సహా పక్కనే ఉన్న మహారాష్ట్ర, చత్తీస్‌గడ్, కర్ణాటక రాష్ట్రాలకు ఒక గొప్ప అనుభూతిని ఇచ్చే పర్యాటక జిల్లాగా పేరు ఉంది. ఉన్న పర్యాటక కేంద్రాలను కాస్త అభివృద్ధి చేస్తే దేశంలోనే గొప్ప పర్యాటక జిల్లాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు కీర్తి వస్తుంది. కానీ, పాలకులు ఆ దిశగా కనీస చర్యలు తీసుకోవడం లేదు. అంతేకాక ఎన్నికల సమయంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని హామీలు ఇస్తున్నా అవికార్యరూపం దాల్చడం లేదు. దీంతో ప్రభుత్వాలు, పాలకులపై జిల్లావాసుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నెన్నో అందాలు...: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అంటేనే అడవుల ఖిల్లాగా పేరు ఉంది. 60శాతం పైగా అడవులు విస్తరించి ఉన్న జిల్లా కావడంతోపాటు అనేక జలపాతాలు, సెలయేరులు జిల్లాలో విస్తరించి ఉన్నాయి. దీనికి తోడు అనేక చారిత్రాత్మక ప్రదేశాలు కూడా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉండడం విశేషం. అంతటి మహోన్నత ఆదిలాబాద్ జిల్లాను పర్యాటకంగా తీర్చిదిద్దే విషయంలో ఏ ఒక్క ప్రభుత్వం కూడా నిధులు విడుదల చేయడంలో చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఆదిమ గిరిజన ఆరాధ్య దైవం కొమురం భీమ్ జన్మించిన జోడెన్ ఘాట్ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పటికీ పూర్తిస్థాయిలో ఇంకా ఆచరణకు నోచుకోలేదు. మ్యూజియం పనులు మినహా ఇతర అభివృద్ధి పనులు జరగడం లేదు. ఆ ప్రాంతానికి ఉట్నూరు లేదా ఆసిఫాబాద్ మీదుగా కెరామెరి ఘాట్స్ మీదుగా వెళ్తే కాశ్మీర్ వెళ్లినట్లే. అలాగే ఆదిలాబాద్ జిల్లాలోని కుంటాల, పొచ్చెర, గాయత్రి జలపాతాలు కనువిందు చేస్తాయి. జైనాథ్ సూర్య దేవాలయం, నాగోబా ఆలయం, ఉట్నూర్ గోండుల జిల్లా, సిర్పూర్ పేపర్ మిల్లు, సింగరేణి కోల్ మైన్స్, బాసర అమ్మవారి క్షేత్రం, నిర్మల్ కొయ్య బొమ్మలు, కడెం కవ్వాల్ అభయారణ్యం ఇలా చెప్పుకుంటూ పోతే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కనీసం 20కి పైగా మంచి పర్యాటక కేంద్రాలు ఉన్నాయి. వీటిని తీర్చిదిదితే కనీసం మూడు నుంచి నాలుగు రోజులపాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యాటకులు గడపడంతోపాటు, మంచి అనుభూతిని పొందే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వాల ఉదాసీనత కారణంగా ఉమ్మడి జిల్లాలో పర్యాటకం పడకేస్తున్నది. గత ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పర్యాటక రంగం అభివృద్ధికి రూ. 100కోట్లు ఖర్చు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ అది ఉట్టిదేనని తేలిపోయింది.

ఆ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి సైతం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న పర్యాటక కేంద్రాల అభివృద్ధిపై సమీక్ష జరిపారు. గతంలో మాదిరిగా కాకుండా తాము కచ్చితంగా పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. ఉమ్మడి జిల్లాకు చెందిన 10మంది ఎమ్మెల్యేలు, పార్లమెంటు సభ్యులు రాజకీయాలను పక్కనపెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ ఇన్చార్జి మంత్రి పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి నిధుల మంజూరుకు ఒత్తిడి చేస్తే కచ్చితంగా నిధులు మంజూరయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆ దిశగా ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# ఆ నాలుగు ప్రాంతాలకు మహర్ధశ



నిజామాబాద్,తెలంగాణ దిశ :హైదరాబాద్: తెలంగాణలో రోడ్లకు మహర్ధశ పట్టనుంది. తెలంగాణలో ఈ ఆర్థిక సంవత్సరానికిగాను జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ చేపట్టాల్సిన 4 జాతీయ రహదారులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తాజాగా ఆర్మూర్–జగిత్యాల, జగిత్యాల–కరీంనగర్, జగిత్యాల– మంచిర్యాల జాతీయ రహదారు లకు సంబంధించి టెండర్లను ఆహ్వానించింది. అంతకుముందు మహబూబ్‌నగర్–గూడె బల్లూర్ హైవేకి సంబంధించిన టెండర్లను గత నెలలోనే ఆహ్వానించింది. ఈ నాలుగు రహదారులను ఎన్‌హెచ్‌ఏఐ మొత్తం 271 కి.మీ. మేర రూ. 10,034 కోట్లతో నిర్మించనుందని సమాచారం. ఈ డిసెంబరులో రోడ్ల నిర్మాణానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ ముగిసిన అనంతరం, జనవరి, ఫిబ్రవరి నెలల్లో ఈ పనులు ప్రారంభించేలా ఎన్‌హెచ్‌ఏఐ చర్యలు చేపట్టనుంది. ఇందులో జగిత్యాల– మంచిర్యాల హైవేని ఈపీసీ (ఇంజినీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ కన్‌స్ట్రక్షన్) పద్ధతిలో నిర్మించనున్నారు. మిగతా మూడింటిని హ్యామ్ విధానంలో వేయనున్నారు. ఈ నాలుగు రహదారులకు పర్యావరణ, అటవీ, రైల్వే అనుమతులు పూర్తయ్యాయి. త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేస్తే వెంటనే పనులు మొదలవుతాయి. జాతీయ రహదారుల వివరాలు..: మహబూబ్‌నగర్– గూడెబల్లూర్ జాతీయ రహదారి: 80 కి.మీ. మేర రూ. 2,662 కోట్లతో జాతీయ రహదారిని నిర్మించనున్నారు. దీని కోసం 465.7 హెక్టార్ల భూమి సేకరించాల్సి ఉంది. ఆర్మూర్– జగిత్యాల జాతీయ రహదారి: 64 కి.మీ. మేర రూ. 2,338 కోట్లతో నిర్మించనున్నారు. ఇందుకు 288.3 హెక్టార్ల భూమి సేకరించనున్నారు.

# ఊడ్చే యంత్రాలతో ఖజనా ఊడ్చేశారు...


హైదరాబాద్,తెలంగాణ దిశ :సాధారణంగా పారిశుధ్యానికి నగరపాలక సంస్థలు భారీగా ఖర్చు పెడుతుంటాయి. ఒకప్పుడు పారిశుద్ధ్య నిర్వహణ మొత్తం మనుషులు చేసేవారు. అయితే నగరాలు విస్తరించడం వల్ల.. శివారు ప్రాంతాలు పెరిగిపోవడం వల్ల పారిశుద్ధ్య నిర్వహణ మనుషుల వల్ల కావడం లేదు. అందుకే నగరపాలక సంస్థలు చెత్త ఊడ్చడానికి ఖరీదైన యంత్రాలను అందుబాటులోకి తీసుకొస్తున్నాయి. వీటిని కొనుగోలు చేయాలంటే భారీగా డబ్బులు కావాలి. అందువల్లే అవి అద్దె ప్రాతిపదికన తీసుకొస్తుంటాయి. ఇంతవరకు బాగానే ఉన్నా.. ఇప్పటికి చెల్లించే అదే భారీగా ఉంటున్నది. వాస్తవానికి ఆ స్థాయిలో చెల్లించే అద్దె ద్వారా కొత్త యంత్రాలు కొనుగోలు చేయవచ్చు. కానీ నగరపాలక సంస్థల్లో వ్యవహారం వేరే విధంగా ఉంటుంది కాబట్టి వందల కోట్లలో అద్దె చెల్లించడానికి సిద్ధంగా ఉంటారు. మనదేశంలో ప్రఖ్యాత నగరపాలక సంస్థల్లో బెంగళూరు ఒకటి. బెంగళూరు నగరం మనదేశ ఐటీ రాజధానిగా పేరుపొందింది. ఇక్కడ అనేక బహుళజాతి సంస్థలు కార్యకలాపాలు సాగిస్తున్నాయి. గతంతో పోల్చి చూస్తే బెంగళూరు నగరం కూడా విపరీతంగా పెరిగింది. పెరిగిన నగరానికి తగ్గట్టుగానే సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత నగరపాలక సంస్థ మీద పడింది. వాస్తవానికి బెంగళూరులో రోడ్లు చాలా చిన్నవిగా ఉంటాయి. ఇక సాయంత్రం పూట ట్రాఫిక్ చెప్పాల్సిన పనిలేదు. వర్షం కురిస్తే మాత్రం నరకం కనిపిస్తుంది. బెంగళూరులో ప్రతిరోజు చెత్త భారీగా పోగుపడుతుంది. ఇలా పోగు పడిన చెత్తను శుభ్రం చేయాలంటే కార్మికులకు తలకు మించిన భారమవుతోంది. ఏటికేడు ఈ సమస్య పెరిగిపోతున్న నేపథ్యంలో నగరపాలక సంస్థ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. అయితే ఈ నిర్ణయం 613 కోట్ల విలువైనది. ఇంతటి డబ్బు పెట్టి కొత్త యంత్రాలు కొనుగోలు చేస్తున్నారనుకుంటే పొరపాటే. బెంగళూరు నగరపాలక పరిధిలో చెత్తను శుభ్రం చేయడానికి.. రోడ్లను ఊడ్చడానికి ఏకంగా 46 స్వీపింగ్ యంత్రాలను బెంగళూరు నగరపాలక సంస్థ అధికారులు అద్దెకు తీసుకున్నారు.

ఏడు సంవత్సరాలపాటు ఈ యంత్రాలను వాడుకునే విధంగా ఒప్పందాలు కుదుర్చుకున్నారు. వాస్తవానికి కర్ణాటక రాజధాని అయిన బెంగళూరు నగరంలో పారిశుద్ధ్యాన్ని పరిరక్షించడానికి తీసుకున్న నిర్ణయం అభినందనీయమైనప్పటికీ.. ఇంతటి ఖర్చుపెట్టి.. అది కూడా యంత్రాలను అద్దెకు తీసుకోవడం ఎంతవరకు సమంజసం అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పరిపాలనలో ఇలాంటివి సహజమేనని వ్యాఖ్యానిస్తున్నారు.

# సిటీలో ఎలివేటెడ్ కారిడార్లు

హైదరాబాద్,తెలంగాణ దిశ : హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు గురించి ఎంత చెప్పినా తక్కువే. మెట్రో రన్ అవుతున్నా, ఎక్కడిక్కక్కడ ఫ్లైఓవర్లు ఉన్నప్పటికీ ట్రాఫిక్ చిక్కులు నగరవాసులకు తప్పడం లేదు. ముఖ్యంగా నార్త్ సిటీ వైపు పరిస్థితి మరింత హారిబుల్‌గా ఉంటుంది. అందుకే దీనికి పరిష్కారంగా అధికారులు చర్యలు చేపట్టారు. ప్యారడైజ్ కూడలి నుంచి సమీర్‌పేట వరకు ఎలివేటెడ్ కారిడార్‌ల నిర్మాణానికి రెండు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. హైదరాబాద్ రోజురోజుకు చాలా వేగంగా విస్తరిస్తోంది. ఈ విస్తరణ కారణంగా శివారు ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగిపోతోంది. అందుకే దీని నుంచి ఉపశమనం కోసం మెట్రో విస్తరణకు ప్రణాళికలు రచించారు. కానీ అది ముందుకు కదలడం లేదు. అందుకే ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న నార్త్‌సిటీపై ఎక్కువ ఫోకస్ చేశారు. ప్యారడైజ్ సర్కిలల్ నుంచి మేడ్చల్, సమీర్‌పేట వైపు వెళ్లే మార్గంలో ట్రాఫిక్ రద్దీ ఊహించని స్థాయిలో పెరిగింది. ఈ మార్గం కేలం నిత్యం ప్రయాణించే లోకల్ వాహనాలే కాకుండా, ఉత్తరాది రాష్ట్రాల నుంచి వచ్చే భారీ వాణిజ్య వాహనాలకు కూడా ప్రధాన రహదారి. దీంతో సాధారణ ప్రయాణ సమయం అంచనాలకు మించి పెరుగుతోంది. ఈ మార్గంలోఉదయం, సాయంత్ర వేళల్లో ట్రావెల్ చేయాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. ట్రాఫిక్ జామ్‌లు, వర్షాలు పడితే సమస్యలు మరింత రెట్టింపు అవుతున్నాయి. వీటికి పరిష్కార మార్గంగానే ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని అధికారులు ప్రణాళికలలు సిద్ధం చేశారు.

# బీజేపీ పెద్దలకు దగ్గరవుతున్న చంద్రబాబు



విజయవాడ,తెలంగాణ దిశ : ఏపీ సీఎం చంద్రబాబుకేంద్ర పెద్దల వైఖరి పూర్తిగా మారిపోయిందని చెప్పవచ్చు. 2024 ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత చంద్రబాబు ప్రాధాన్యం కేంద్రంలో పెరిగింది. దానికి కారణం ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉండి.. మోదీ మూడోసారి ప్రధాని అయ్యేందుకు అవసరమైన సంఖ్యా బలాన్ని అందించగలిగింది తెలుగుదేశం పార్టీ. అయితే గత అనుభవాల దృష్ట్యా చంద్రబాబు కేంద్ర పెద్దలతో చాలా సఖ్యతగా మెలుగుతూ వచ్చారు. గతానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ఏ విషయంలోనూ గాబరా పడటం లేదు. కేంద్రంతో ఇబ్బందులు తెచ్చుకునే పరిస్థితి లేదు. అయితే ఈ కేంద్ర పెద్దలతో నమ్మదగని మిత్రుడు అనిపించుకున్నారో.. అదే పెద్దలతో శభాష్ అంటూ చప్పట్లు కొట్టించుకుంటున్నారు. విశాఖ పెట్టుబడుల సదస్సులో అయితే కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ చంద్రబాబుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.


# ఉగాదికి జాబ్ క్యాలెండర్

**విజయవాడ,తెలంగాణ దిశ :** ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ మధ్య జరిగే తెలుగు సంవ త్సరాది ఉగాది పండుగను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా వినియోగించుకోనుందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఉగాది రోజున ఒక కీలక ప్రకటన చేయడానికి సిద్ధమవుతున్నారన్న ప్రచారం ఆసక్తి రేపుతోంది. గతంలో కూడా పెద్ద నిర్ణయాలు, అభివృద్ధి ప్రాజెక్టుల విషయంలో ముందుగానే ప్రజలకు సంకేతాలు ఇచ్చిన లోకేశ్, ఈసారి కూడా అదే తరహా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిరుద్యోగ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టింది.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తోంది. ఈ క్రమంలోనే పెట్టుబడులను ఆకర్షించేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటివరకు దాదాపు 23 లక్షల కోట్ల రూపాయల విలువైన పెట్టుబడి ఒప్పందాలు కుదిరిన ట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ ఒప్పందాలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఇదే సమయంలో ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీ ఉద్యోగాలపై కూడా సమీక్ష జరిపినట్టు తెలుస్తోంది. పోలీస్, రెవెన్యూ సహా వివిధ విభాగాల్లో కలిపి 23 వేలకుపైగా పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఏయే శాఖల్లో ఎంతమంది అవసరమో వివరాలతో కూడిన జాబితాను అధికారులు సిద్ధం చేసినట్టు సమాచారం. అంతేకాదు, ఈ ఏడాది రిటైర్ కానున్న ఉద్యోగుల వివరాలను కూడా ముందుగానే పరిశీలించి, ఆ స్థానాలు ఖాళీ కాకముందే భర్తీ చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉందని చెబుతున్నారు. ఈ మొత్తం ప్రక్రియకు సంబంధించి ఉగాది నాటికి ఒక సమగ్ర జాబ్ క్యాలెండర్ విడుదల చేసే యోచనలో మంత్రి నారా లోకేశ్ ఉన్నారని సమాచారం. ఒకేసారి పోలీస్, గ్రూప్ పరీక్షలు, ఇతర శాఖల ఉద్యోగాలకు సంబంధించిన స్పష్టమైన టైమ్‌లైన్‌ను ప్రకటించే అవకాశముందని అంటున్నారు. ఉగాది రోజున ఈ ప్రకటనను గ్రాండ్‌గా చేయాలని ప్రభుత్వం భావిస్తున్న ట్లు తెలుస్తోంది. గతంలో వైసీపీ ప్రభుత్వం కూడా జాబ్ క్యాలెండర్ పేరిట ప్రకటనలు చేసినా, అవి పూర్తిస్థాయిలో అమలుకాలేదన్న విమర్శలు ఉన్నాయి. 2023లో ఒకసారి మాత్రమే క్యాలెండర్ ప్రకటించి, ఆ తర్వాత ప్రక్రియ నిలిచిపోయిందని నిరుద్యోగులు ఆరోపిస్తున్నారు. 2024లో అయితే ఆ అంశం పూర్తిగా తెరమరుగైన పరిస్థితి కనిపించింది.

అయితే కూటమి ప్రభుత్వం తొలి ఏడాదిలోనే డీఎస్సీ ద్వారా సుమారు 16 వేల మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇచ్చింది. తాజాగా గ్రూప్?1, గ్రూప్?2 నియామక ప్రక్రియను కూడా ముందుకు తీసుకెళ్లింది. ఈ నేపథ్యంలో ఉగాది రోజున రానున్న ప్రకటన నిరుద్యోగ యువతకు పెద్ద ఊరటనిస్తుందన్న అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పుడు అందరి దృష్టి ? ఉగాది రోజున మంత్రి నారా లోకేశ్ చేసే ఆ కీలక ప్రకటన ఏ రూపంలో ఉంటుందన్నదానిపైనే ఉంది.

# ఏఐతో ముందస్తు గుర్తింపు



రొమ్ము క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడంలో కృత్రిమ మేధ అద్భుతంగా పనిచేస్తున్నది. రేడియాలజిస్టులపై పనిభారాన్ని తగ్గించడంతోపాటు ఫలితాలను మెరుగుపరచడంలోనూ సాయపడుతున్నది. స్వీడన్‌లోని లండ్ యూనివర్సిటీ పరిశోధకులు నిర్వహించిన తాజా అధ్యయనం.. ఈ విషయాలను వెల్లడించింది. ఇందుకు సంబంధించిన వివరాలను 'ది లాన్సెట్' ప్రచురించింది. పరిశోధనలో భాగంగా, స్వీడన్‌కు చెందిన లక్ష మంది మహిళలకు రొటీన్ మామోగ్రఫీ (స్క్రీనింగ్ నిర్వహించారు. సాధారణ పద్ధతి కంటే ఏఐ వాడకం వల్ల రొమ్ము క్యాన్సర్ గుర్తింపు 29 శాతం పెరిగినట్లు ఈ సందర్భంగా గుర్తించారు. ఇంటర్వెల్ క్యాన్సర్లు (రెండు (స్క్రీనింగ్‌ల మధ్య బయటపడే ప్రమాదకర క్యాన్సర్లు) 12 శాతం తగ్గినట్లు వెల్లడించారు. ముఖ్యంగా వ్యాప్తిచెందే అవకాశం ఉన్న కొన్నిరకాల క్యాన్సర్లను ప్రారంభదశలోనే గుర్తించడంలో కృత్రిమ మేధ మెరుగైన ఫలితాలను ఇచ్చినట్లు పరిశోధకులు చెబుతున్నారు. అంతేకాకుండా.. రేడియాలజిస్టుల పనిభారాన్ని తగ్గించడంలోనూ కృత్రిమమేధ సాయపడుతున్నదని అంటున్నారు. సాధారణంగా మామోగ్రఫీ (స్క్రీనింగ్‌ను ఇద్దరు రేడియాలజిస్టులు విశ్లేషించాల్సి ఉంటుంది. అయితే ఏఐని ఉపయోగించడం ద్వారా రేడియాలజిస్టుల పనిభారం 44 శాతం వరకూ తగ్గిందట. తక్కువ రిస్క్ ఉన్న కేసులను నేరుగా ఒక రేడియాలజిస్టుకు, అనుమానా స్పదంగా ఉన్న కేసులను ఇద్దరు నిపుణులకు పంపడం ద్వారా సమయం ఆదా అయ్యింది. ఏఐలోని సాంకేతికత మామోగ్రామ్ చిత్రాలను కొన్ని సెకన్లలోనే స్కాన్ చేస్తుంది. అసాధారణంగా, గడ్డలు ఉన్న ప్రాంతాలను హైలైట్ చేస్తుంది. ఇది మానవ కళ్లు గుర్తించలేని అతి సూక్ష్మమైన మార్పులను కూడా పసిగడుతుంది. దాంతో, వ్యాధిని ముందస్తుగా గుర్తించి.. మరింత వేగంగా, సమర్థంగా చికిత్స అందించే అవకాశం ఉంటుందని పరిశోధకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# రాజకీయమంటే హంగామా చేయడమా..?

రాజకీయాలు పూర్తిగా కలుషితమయ్యాయి. నేరచరిత్ర ఉన్నవారు క డా హంగామా చేస్తున్నారు. కోర్టులో కేసుకు హాజరు కావడం కోసం హంగామా చేయడం దారుణం కాక మరోటి కాదు. దానికోసం పోలీసులు హైరానా పడడం, భారీగా బందోబస్తు ఏర్పాటు చేయడం పరిపాటిగా మారింది. వీరికోసం ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీస్ సిబ్బంది సమయాన్ని, శక్తిని వృధా చేస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో సిబిఐ కోర్టుకు హాజరయ్యేందుకు వచ్చిన జగన్ యధావిధిగా తన మార్క్ హంగామాతో వచ్చారు. పదినిముషాల పాటు కోర్టులో హాజరు కావడానికి మందీమార్బలంతో రావడం, ఇతరులకు అసౌకర్యం కలిగించడం, ఆయన గారి కోసం పోలీసులు నానా హడావిడి చేయడం, రక్షణ కోసం అంటూ జనాన్ని రోడ్డుమీది నుంచి తరిమెయ్యడం లాంటివి చూశాం. గురువారం హైదరాబాద్‌లో జగన్ చేసిన హంగామా చూశాక ఇలాంటి నేతలను ఎన్నకుందుకు ప్రజలు సిగ్గుపడాలి. మన ఓట్లతో వీరు ఊరేగడమేంటని ఆలోచన చేయాలి. జగన్ ఎన్నికయ్యాక ఇప్పటి వరకు అసెంబ్లీకి రావడం లేదు. అలాగే ప్రతిపక్షనేత హోదా ఇస్తేనే వస్తానని మొండి కేశారు. ఇక విశాఖ వచ్చినా, గుంటూరుకు వెళ్లినా ఇదే రకంగా హంగామా చేశారు. ఆయన ర్యాలీగా వచ్చే తోవలో ప్రాణాలు పోగ్గొట్టుకుంటే మాకేంది అన్న రీతిలో జగన్ అహంకారంగా సాగుతున్నారు. ఇకపోతే గతంలో కెటిఆర్ క డా ఒకటి రెండు సందర్భాల్లో ఇలాగే చేశారు. ఇ- కార్ రేసులో విచారణకు వచ్చిన ప్పుడు, మరో సందర్భంలో ఇలా చేశారు. భారీ కాన్వాయ్‌లతో రావడం, హంగామా చేయడం అవసరమా అన్నది ఆలోచన చేయాలి. కోర్టులు ఆంక్షలు విధిస్తే తప్ప వీరు ర్యాలీలు ఆపేలా లేరు. కనీసం కోర్టుకు విచారణకోసం వచ్చే సందర్భంలో అయినా కోర్టులే ఆంక్షలు విధిస్తే మంచిందని ప్రజలు కోరుకుంటున్నారు. అధికారంలో ఉండగా అడ్డదిడ్డంగా సంపాదించడం, ప్రజలను పురుగుల్లా చూడడం, ఓట్ల కోసం దండాలు పెట్టడం, పీఠమెక్కగానే హంగామాలు చేయడం భారత రాజకీయాల్లో పరిపాటిగా మారింది. ప్రజలే దీనిగురించి ఆలోచించాలి. ఇలాంటి వారిని రాజకీయాలకు దూరం పెట్టాలి. అధికారంలో ఉంటే తమంత గొప్పవారు లేరని భావించడం,అధికారం పోయాక, అధికారంలో ఉన్నవారిని విమర్శించడం ఇప్పుడు కొత్త తరం రాజకీయాలు చూస్తున్నాం. ప్రత్యర్థులను వేధించడమే అధికారం పరమావధి అన్నట్టుగా తెలుగునాట రాజకీయాలను మార్చిన ఘనత కేసీఆర్, జగన్‌రెడ్డిలకు దక్కింది. ఓటుకునోటు కేసులో పట్టుకుని జైలులో వేసిన రేవంత్‌రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి కావడాన్ని కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ కారణంగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేటీఆర్,హరీష్ రావులు ఒంటికాలి మీద లేస్తున్నారు. అసభ్యంగా వాడు, వీడు అని సంబోధిస్తున్నారు. జగన్ క డా అప్పుడే ఎపిలో అంతా అయిపోయిందన్న భావనలో మాట్లాడుతున్నారు. క టమి ప్రభుత్వం దారుణంగా ఉందని రంకెలు వేస్తున్నారు. ఇలాంటి జగన్,కేసీఆర్‌లనే ప్రజలు మట్టికరిపించారని మరచి మాట్లాడుతున్నారు. ఇకపోతే ఏం జరుగుతుందో తెలుసుకోకుండా అటు జగన్, ఇటు కెటిఆర్ అర్జంటుగా గద్దెమీద ఊర్చోవాలన్న తొందరలో ఏదిపడితే అది మాట్లాడేస్తున్నారు. సోషల్ మీడియాలో ఎవరు పడితే వాళ్లు, ఏదిపడితే అది వాగుతున్నారు. తమచేతిలో సోషల్ మీడియా ఉందన్న గర్వంతో ఇష్టానుసారం పోస్టులు పెడుతున్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత వీరిద్దరూ సోషల్ మీడియాపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. బలమైన సోషల్ మీడియా సైన్యాన్ని ఏర్పాటు చేసుకుంటే ఎన్నికల్లో గెలిచిపోవచ్చునని, అలా లేనందునే గత ఎన్నికల్లో ఓడిపోయా మని కేటీఆర్ గతంలో ఓ సందర్భంలో అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌కు బలమైన సోషల్ మీడియా సైన్యం ఉండి క డా గత ఎన్నికల్లో ఓటమిని తప్పించుకోలేదు. తాను చేసిందంతా ప్రజల మంచికోసమే అన్న భ్రమలో బటన్ నొక్కుతూ పోయారు. ఇప్పుడేమో ర్యాలీలు, హంగామాలతో మళ్లీ తన ప్రతాపం చాటుతున్నారు. ప్రజల్ని తక్కువ అంచనా వేయడం వల్లే తాము ఓడిపోయామని ఈ రెండు పార్టీల వాళ్లు ఇంకా గుర్తిచడం లేదు. తాము అధికారంలో ఉంటే అంతా సవ్యంగా ఉందని, ఇతరులు అధికారంలో ఉంటే సర్వనాశనం అయిపోతోందని ఎపిలో జగన్, తెలంగాణలో కెటిఆర్ భావిస్తున్నారు. కెసిఆర్ ఉన్నప్పుడే తెలంగాణ బాగుండేదని, ఇప్పుడు ప్రమాదంలో పడిందని కెటిఆర్ నిరంతరంగా ప్రచారం చేయించు కుంటున్నారు. జగన్ అనుయాయులు క డా ఇదే తరహాలో మీడియా సమావేశాలు పెట్టివాపోతున్నారు. మధ్యలో తెలంగాణ సెంటిమెంట్‌తో బిఆర్ఎస్ నేతలు మళ్లీ తమ రాజకీయ పాచికలు వేస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, ఆ తర్వాత క డా కొంత కాలంపాటు ఇదే సెంటిమెంట్‌ను రగిలించి బీఆర్ఎస్ రాజకీయంగా లాభపడింది. అధికారం పోవడంతో ఈ ఇద్దరు నేతలు సొంత మీడియాలో అసత్య కథనాలు, అబద్దాలను ప్రచారం చేసుకుంటున్నారు. అయితే క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎవరేమిటో తెలుసు. అందుకే జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ బోల్తాపడింది. బిజెపి క డా అతిగా ఊహించుకుని బొక్కబోర్లా పడింది. ఇవన్నీ ఒక ఎత్తయితే హంగామా రాజకీయాలను రాజకీయ పార్టీల నేతలు మానుకోవాలి. ప్రజలను పరామర్శించ డానికి హంగామా అవసరం లేదు. కోర్టుకు హాజరయినప్పుడు క డా మందీమార్బలంతో ర్యాలీలు అవసరం లేదు. ఈ విషయాలు అన్ని పార్టీలకు అవసరం. అధికారంలో ఉన్నా, లేకపోయిన పార్టీలు ఈ సూత్రాన్ని పాటించాలి. తమ బలప్రదర్శన కోసం ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దు. తమను ఆదరించి అక్కున చేర్చుకున్న వాళ్లే ఎన్నికల్లో ఎందుకు తిరస్కరించారో ఓడిన ప్రతి నాయకుడు తెలుసుకోవాలి. గుణపాఠం నేర్చుకోవాలి. ఓడిపోతే ఎదుటి పార్టీ వారిపై నెపం నెట్టి తప్పించుకోవడం రాజకీయ లక్షణం కాదని గుర్తించాలి. తెలంగాణలో తమకు తిరుగులేదని భావించిన బీఆర్ఎస్‌కు ఈ దుస్థితి ఎందుకు ఏర్పడిందో, ఎపిలో బటన్లు నొక్కినా ఎందుకు ప్రజలు తిరస్కరించారో గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకొంటేనే ఈ రెండు పార్టీలకు మనుగడ ఉంటుంది. అహంకారపూరిత పోకడలను సమాజం హర్షించదని ప్రతి రాజకీయ నేతా గుర్తించాలి.

# తాడిచెర్ల చెరువు కట్టపై రోడ్డు నిర్మాణానికి సర్వే



**మంథని ,తెలంగాణ దిశ :** మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో కోమటికుంట కట్టను ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులుపరిశీలించారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఉన్నత అధికారుల ఆదేశాలతో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ హెల్పర్ నారా రవి సర్వే చేపట్టారు. గత నెల తాడిచర్ల కాపురం గ్రామాల జెన్కో భూనిర్వాశిత హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసారపు రవి గ్రామ రైతుల పక్షాన జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. తాడిచెర్లలో జన్కో లేదా ఏఎ మ్మార్ సిఎస్ఆర్ నిధులతో కోమటికుంట చెరువు నుండి ఎమ్మార్ ఆర్ అండ్ ఆర్ ప్లాట్ల వరకు అభివృద్ధి పనులు చేయాలని ఆయన కోరారు. ఈ వినతి మేరకు కోమటికుంట చెరువు కట్టపై తార్రోడ్డు లేద సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఇరిగేషన్ అధికారులు సర్వే చేసి ప్రణాళికలు రూపొందించనున్నారు.

# కామ్ గా మారిన గీత...



**కాకినాడ,తెలంగాణ దిశ :** వైసీపీ నేత వంగా గీత ఎందుకో యాక్టివ్ గా లేరు. ఫైర్ బ్రాండ్ గా ముద్రపడిన వంగా గీత ఇప్పుడు రాజకీయంగా కామ్ అయిపోయారు. గత ఎన్నికల్లో పిఠాపురం నియోజకవర్గం నుంచి వైసీపీ ,్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అక్కడ పవన్ కల్యాణ్ బరిలో ఉండటంతో వంగా గీతను పిఠాపురం ప్రజలు ఆదరించలేదు. నాడు ముఖ్యమంత్రి హోదాలో జగన్ తాము అధికారంలోకి వస్తే వంగా గీతను ఉప ముఖ్యమంత్రి పదవిని క డా చేస్తానని హామీ ఇచ్చినా వర్క్ అవుట్ కాలేదు. 2024 ఎన్నికల్లో దారుణ ఓటమి తర్వాత వంగా గీత పెద్దగా కనిపించడం లేదు. అప్పడప్పుడు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం మినహా పూర్తిస్థాయిలో యాక్టివ్ గా లేరన్నది వాస్తవం. 2019 ఎన్నికల్లో వంగా గీత కాకినాడ పార్లమెంటు నియోజకవర్గం నుంచి వైసీపీ ,్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. ఐదేళ్లు బాగానే ఉన్నారు. అయితే ఆమెకు పార్లమెంటు కంటే శాసనసభలోకి ప్రవేశించాలన్న మక్కువే ఎక్కువ ఉంది. జగన్ క డా పిఠాపురం నియోజకవర్గం కేటాయించడంతో పవన్ కల్యాణ్ తో హోరా హోరీ పోరాడారు. కానీ అవతల ఉన్నది పవన్ కల్యాణ్ కావడం, ఆయన అభిమానులు,సామాజికవర్గం ఓటర్లు పవన్ కు పక్కాగా ఓటేయడంతో వంగా గీత దారుణంగా ఓటమి పాలయ్యారు. ఇక పవన్ కల్యాణ్ పిఠాపురం నియోజకవర్గాన్ని తన అడ్డాగా మార్చుకున్నారు. ఆయన వచ్చే ప్రతి ఎన్నికల్లోనూ పిఠాపురం నుంచి బరిలోకి దిగుతారు.. పవన్ కల్యాణ్ పై పోటీ చేసి గెలుపొందడం కష్టమేనని భావిస్తున్న వంగా గీత తనకు వేరే నియోజకవర్గాన్ని అప్పగిస్తే బాగుంటుందన్నఅభిప్రాయంలో ఉన్నట్లు కనపడుతుంది. ఇక్కడ మళ్లీ పవన్ పై పోటీ చేసినా గెలుపు అనేది చాలా వరక కష్టమే కావడంతో ఆమె మరొక నియోజకవర్గానికి షిఫ్ట్ అవ్వాలని భావిస్తున్నారు.

# తెలుగు తమ్ముళ్ల మధ్య తగవులు

**విజయవాడ,తెలంగాణ దిశ :** తెలుగుదేశం తన చరిత్రలోనే ఎన్నడూ లేని రీతిలో అత్యధిక సీట్లను సాధించి ఏపీలో మళ్లీ అధికారంలోకి వచ్చింది. ప్రత్యర్థి వైసీపీను నేలకరిపించడమే కాదు.. కేంద్రంలోనూ అనుకూల వాతావరణం రావడంతో ఆ పార్టీ ఎప్పుడూ లేనంత స్ట్రాంగ్‌గా ఉంది. కానీ పార్టీ కార్యకర్తల్లో ఎక్కడో ఆవేదన.. సీనియర్లలో ఎందుకో అసంతృప్తి. ఆత్మగౌరవ నినాదానికి ప్రతిరూపమైన తెలుగుదేశం సోల్.. దెబ్బతింటోందా.. అన్న ఆలోచన కల్ట్ తెలుగుదేశం అభిమానుల్లో కలుగుతోంది. తెలుగుదేశం? అత్యంత విజయవంతమైన, దేశంలోని అతిపెద్ద రీజనల్ పార్టీ. 44 ఏళ్ల క్రితం ప్రారంభమైన తెలుగుదేశానికి కార్యకర్తలే అసలైన బలం. సైద్ధాంతిక పునాదులతో నిర్మితమైన ఆ పార్టీ కాలానుగుణంగా వస్తున్న మార్పులతో సతమతమవుతోందా అనిపిస్తోంది. కొత్త లీడర్ల ప్రవేశం.. ఇతర పార్టీ నేతల సాంగత్యం.. నేతల్లో తగ్గిపోతున్న ఎమోషన్.. ఇవన్నీ కార్యకర్తలకు కాస్త కష్టం కలిగిస్తున్నట్లుగానే ఉంది. పార్టీలోనే కొందరి సీనియర్ నేతల సణుగుళు కూడా అందుకు నిదర్శనమే..!తెలుగుదేశం అనేది బలమైన భావోద్వేగాలతో నిర్మితమైన ప్రాంతీయ పార్టీ.. కార్యకర్తల్లో ఉద్వేగం.. అంకిత భావం ఎక్కువ. వ్యక్తుల కంటే పార్టీ ఎక్కువ అనే ఫీలింగ్ ఆ పార్టీకి ఇంధనం. అందుకే ఎన్ని ఆటుపోట్లు వచ్చినా తట్టుకుంది. నాలుగు సార్లు ఎన్నికల్లో ఓడిపోయినా ఇంకా నిలబడగలిగింది. అయితే కాలానుగుణంగా వస్తున్న మార్పులు పార్టీ కట్టును తప్పిస్తున్నాయా అనిపిస్తోంది. ముఖ్యంగా ఈసారి ఎన్నికల తర్వాత తెలుగుదేశంలో ఆ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా బయటపార్టీల నుంచి తీసుకున్న నాయకుల వల్లనైతేనేమీ.. తెలుగుదేశంలో పైస్థాయి నాయకత్వం నుంచీ కిందిస్థాయి వరకూ కాలక్రమేణా జరిగిన నాయకత్వ మార్పుల వల్లనైతే నేమీ ఒకప్పటి గాఢత తగ్గిందనేది వాస్తవం. కోర్ తెలుగుదేశానికి అధికారంలో భాగస్వామ్యం దక్కడం లేదనడానికి ఓ చిన్న ఎగ్జాంపుల్ మంత్రివర్గ కూర్పే. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి మినహా.. 24మంది మంత్రులు ఉన్నారు. వీరిలో మిత్రపక్షాలకు చెందిన నలుగురూ కొత్తమంత్రులే. వారని మినహాయిస్తే.. మిగిలిన 20మంది మంత్రుల్లో పాతవారు కేవలం ఆరుగురు. అంటే మిగిలిన 14మంది కొత్తవారే. ఇందులో ఇతర పార్టీల్లోకి వెళ్లొచ్చిన వాళ్లు.. యాక్టివ్‌గా లేని వాళ్లు ఉండటం తెలుగుదేశం కార్యకర్తలకు అప్పుడే నచ్చలేదు. కొత్త నాయకత్వం పేరుతో పార్టీ ఆఔంను ఏమాత్రం అర్థం చేసుకోని వారికి అప్పగిం చారనే విమర్శలున్నాయి. ఇక కొంతమంది మంత్రులు "ఏ కోటాలో" మంత్రి పదవి దక్కించుకున్నారో తెలీదు కానీ .. అసలు వాళ్లకి పార్టీతో కిందిస్థాయిలో కనెక్షన్ లేదు. పార్టీని కాపాడటానికో.. లేక ఆర్థిక పరిపుష్టి కలిగించడానికో.. లేక ప్రత్యర్థి పార్టీనిబలహీనపర చాలన్న లక్ష్యంతోనో కొన్ని నిర్ణయాలు జరిగా యి. వీటివల్ల తెలుగు దేశంలో ఎప్పటి నుంచో ఉన్న సీనియర్లు పక్కకు తప్పుకోవలసి వచ్చిం ది. పార్టీ అధికారంలోకి వచ్చినా.. తాము గెలిచినా కూడా కొంతమం ది పార్టీ నేతలు 'త్యాగం' చేయాల్సి వచ్చింది. చాలా నియోజకవర్గాల్లో పొత్తుల వల్ల అడ్జెస్ట్‌మెంట్‌లు, బయట నుంచి తీసుకున్న వారి వల్ల కలిగిన ఇబ్బందులు ఇలా అనేక రూపాల్లో కొన్నాళ్లుగా ప్రతిస్పందనలు వస్తూనే ఉన్నాయి. తెలుగుదేశంలో పార్టీని ఓన్ చేసుకుని ? పార్టీ లైన్‌పై చాలా కచ్చితంగా ఉండే నేతలు కొంతమంది ఉన్నారు. అయ్య న్న పాత్రుడు పార్టీ అధికారంలో లేనప్పుడు.. తన వాయిస్‌ను బలంగా వినిపించారు.

ఇతర పార్టీల నేతలకు ప్రాధాన్యం ఇవ్వడాన్ని అంతగా ఇష్టపడరు. ఈ మధ్య ఆయన కుమారుడు కూడా నేరుగా ఇలాగే మాట్లాడారు. "వైసీపీ వాళ్లకి వంగి దండాలు పెట్టాల్సిన ఖర్మ లేదన్నా రు.." టీడీపీలో మరో

## పాత నేతలు వర్సెస్ కొత్త లీడర్లు

నేత చింతమనేని ప్రభాకర్ ఫైర్‌బ్రాండ్. పార్టీ లైన్ విషయంలో పక్కాగాఉ ంటారు. ఆయనకు కూడా ఏలూరు జిల్లాలో సమస్యలు వచ్చాయి. మంత్రి పార్థసారథి కొంతమంది వైసీపీ నేతలను పార్టీలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారంటూ చిరాకుపడ్డారు. పార్టీ పుట్టినప్పటి నుంచీ ఉన్న వాళ్లలో ఇప్పటికీ కొనసాగుతున్న వారిలో అయ్యన్న, బుచ్చయ్య చౌదరి ఉన్నారు. వయసు మీద పడుతున్నా తనకు మంత్రి పదవి రాకపోవడంపై బుచ్చయ్య చాలా సార్లు ఆవేదన చెంది.. ఇక తనకు రాదని డిసైడై పార్టీలో స్తబ్ధుగా ఉంటున్నారు. అయితే ఆయన కూడా ఈమధ్య కొంతమంది "జూనియర్లు" తనకే సలహాలు ఇస్తున్నారంటూ చిటపటలాడారు. పార్టీ పుట్టినప్పటి నుంచీ ఉన్న మరో నేత యనమల కూడా సైడ్‌లైన్ అయిపోయారు. ఆయన కూడా అప్పడప్పుడూ కనిపించీ.. కనిపించనట్లు అసంతృప్తి బయటపెడుతూనే ఉ ంటారుతెలుగుదేశం అధికారంలో ఉన్నా.. లేకున్నా.. ఆ పార్టీ నాయకత్వం చాలా పటిష్టంగా ఉంటుంది. అధికారంలో ఉన్నప్పుడు దేవేందర్ గౌడ్, ఎర్రన్నాయుడు, యనమల, అయ్యన్న వంటి సీనియర్లు పార్టీకి వెన్నుదన్నుగా ఉండేవారు. 2004-14 ప్రతిపక్షంలో ఉన్నప్పుడు.. పయ్యావుల, ధూళిపాళ్ల, దేవినేని రేవంత్ రెడ్డి లాంటి వాళ్లు పార్టీకి స్ట్రైకింగ్ ఫోర్సుగా ఉండేవారు. కానీ 2014 నుంచే పార్టీ ఫంక్షనింగ్‌లో చాలా మార్పులు వచ్చాయి. సీనియర్లు పార్టీని డిఫెండ్ చేయడం మానేశారు. మంత్రి పదవి రావడం లేదన్న అసం తృప్తి వల్ల ధూళిపాళ్ల రాష్ట్ర కార్యాలయానికి రావడమే మానేశారు. తనను పక్కన పెట్టారని దేవినేని కూడా అంతంత మాత్రంగానే ఉన్నారు. ప్రత్యర్థి పార్టీ నుంచి ఏదైనా విమర్శ వస్తే.. ఇప్పుడు పార్టీ తరపున మాట్లాడటానికి వంగలపూడి అనిత తప్ప ఎవరూ లేరు. ఇంకా ఎంత దైన్యస్థితి అంటే ఏదైనా మంత్రిత్వ శాఖకు సంబంధించిన విషయాలపై ఆరోపణలు వస్తే.. అన్నింటికీ చంద్రబాబో.. లోకేషో ఆన్సర్ చేసుకోవాలి తప్పితే.. ఆ మంత్రుల జాడ ఉండదు. ఇలాంటి పరిణామాలతో పార్టీ కార్యకర్తలు ఇబ్బంది పడుతున్నారు. లీడర్ల కన్నా పార్టీనే నమ్మే కార్యకర్తలు తెలుగుదేశంలో ఎక్కువగానే ఉంటారు. అలా పార్టీతో మమేకం అయిన స్థానిక నాయకత్వంతో వాళ్లు కలవగలుగుతారు కానీ.. మిక్సిడ్ కల్చర్ వాళ్లకు కాస్త ఇబ్బందిగానే ఉంది. ఇంక కొన్ని చోట్ల అయితే పార్టీని పూర్తిగా గాలికొదిలేసి సంపాదించడమే టార్గెట్ గా ఉన్న ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. ఇందుకోసం అప్పటికే వాటిలో పాతుకుపోయిన వైసీపీ వాళ్లలో సెటిల్ చేసుకున్న చెట్టాపట్టాలు వేసుకోవడం టీడీపీ హార్డ్‌కోర్‌కు మింగుడు పడటం లేదు. పార్టీలో జరుగుతున్న పరిణామాల గురించి ఓ పాత నాయకుడిని కదిలిస్తే?" ఇవన్నీ చిన్న సార్‌కు.. పెద్దసార్‌కు తెలీకుండానే జరుగుతున్నా యా.."?అన్నారు. ఏ పార్టీలో అయినా కొత్త నాయకత్వం రాక తప్పదు. అది బయట నుంచైనా రావొచ్చు.. లేక అంతర్గతంగానే మారొచ్చు. కానీ ఆ మార్పు అనేది పార్టీ ఆత్మను దెబ్బతీయకూడదు.

# సుస్మితకు 75 కోట్ల లాభం



మెగాస్టార్చిరంజీవి గురించి మనం ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇండస్ట్రీలో తనకున్న రికార్డులు ఆయనను చాలా గొప్పగా పరిచయం చేస్తూ ఉంటాయి. 70 సంవత్సరాలవయసులో కూడాప్రస్తుతం ఇండ స్ట్రీలో ఉన్న యంగ్ హీరోలకు ఏమాత్రం తీసిపోకుండా సినిమాలను చేస్తున్న ఘనత తనకే దక్కుతుంది. అలాంటి చిరంజీవి రీసెంట్ గా 'మన శంకర్ వరప్రసాద్' సినిమాతో సూపర్ సక్సెస్ ని సాధిం చాడు. ఇక ఈ సినిమాకి తన కూతురు అయిన సుష్మిత ఒక ప్రొడ్యూసర్ గా కొనసాగిన విషయం మనకు తెలిసిందే. ఇక మరో ప్రొడ్యూసర్ గా సాహు గారపాటి వ్యవహరించారు. వీళ్ళిద్దరు కలిసి ఈ సినిమా కోసం 150 కోట్ల బడ్జెట్ ను కేటాయించారు. ఇందులో సుష్మిత కొణిదల 75 కోట్ల వరకు బడ్జెట్ పెట్టినట్టుగా తెలుస్తోంది. అయితే ఈ సినిమా ఇప్పుడు 400 కోట్ల మార్క్ ను టచ్ చేస్తున్న క్రమంలో దాదాపు 200 కోట్ల వరకు రిటర్న్ వచ్చే అవకాశాలైతే ఉన్నాయి. అంటే తను పెట్టిన పెట్టుబడి 75 కోట్లు తీసేస్తే ఆమెకు దాదాపు 125 కోట్ల వరకు ప్రాఫిట్ అయితే వచ్చినట్టుగా తెలుస్తుంది. ఇక ఏది ఏమైనా కూడా చిరంజీవి తన కూతుర్ని స్టార్ ప్రొడ్యూసర్ గా మార్చాలనే ఉద్దేశ్యంతో తను చేస్తున్న ఈ కమర్షియల్ సినిమాకి ప్రొడ్యూసర్ గా వ్యవహరించమని చెప్పినట్టుగా తెలుస్తుంది. చిరంజీవికి తెలుసు?ఒకవేళ తేడా కొట్టిన కూడా ఈ సినిమా పెట్టిన బడ్జెట్ ను రికవరీ చేయగలదనే నమ్మకం చిరంజీవికి ఉంది. కాబట్టే సాహు గారపాటి గారితో కొలాబ్రేట్ చేసి మరి సుస్మిత ని ప్రొడ్యూసర్ గా పరిచయం చేశాడు.ఇక ఏది ఏమైనా కూడా ఈ సినిమా వల్ల సుష్మిత మంచి ప్రొడ్యూసర్ గా అవతరించిందే రాబోయే సినిమాలతో కూడా ఆమె సక్సెస్ ఫుల్ సినిమాలను చేయగలిగితే టాప్ ప్రొడ్యూసర్ గా మారుతుందని చెప్పడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు?

## టాలీవుడ్‌లో సీక్వెల్స్ ట్రెండ్ జోరు.. పార్ట్ 2, పార్ట్ 3లతో రాబోతున్న భారీ సినిమాలు!



ఒకప్పుడు సినిమా అంటే ఒక పార్ట్‌తో ముగిసిపోయే కథ. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. తెలుగు ప్రేక్షకులు ఎక్కువగా వినని "సీక్వెల్" అనే పదం ఇప్పుడు ఇండస్ట్రీలో అత్యంత వినిపిస్తున్న మాటగా మారింది. ఒక హిట్ సినిమా వస్తే× దానికి రెండో భాగం, మూడో భాగం తీసే ట్రెండ్ వేగంగా పెరుగుతోంది. దర్శకులు, హీరోలు, నిర్మాతలు అందరూ ఇప్పుడు సీక్వెల్స్‌పైనే దృష్టి పెడుతున్నారు. ప్రేక్షకుల్లోనూ అదే ఆసక్తి కనిపిస్తుండటంతో ఇది ఇండస్ట్రీలో ఓ కొత్త ట్రెండ్‌గా మారింది. ఫ్యామిలీ ఎమోషన్‌తో కూడిన క్రైమ్ థ్రిల్లర్‌గా 'దృశ్యం' సిరీస్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. వెంకటేష్ నటించిన 'దృశ్యం', 'దృశ్యం 2' రెండూ సూపర్ హిట్ అయ్యాయి. ఇప్పుడు 'దృశ్యం 3' కోసం సిద్ధమవుతున్నారు. మలయాళ వెర్షన్ ఇప్పటికే పూర్తయి విడుదలకు రెడీగా ఉండగా, హిందీ వెర్షన్ షూటింగ్ దశలో ఉంది. రెండో భాగం ముగిసిన దగ్గర నుంచే మూడో భాగం ప్రారంభమవుతుందని సమాచారం.పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఈ ఏడాది రెండు భారీ సీక్వెల్స్‌తో రానున్నాడనే టాక్ గట్టిగా వినిపిస్తోంది. అవే 'కల్కి 2', 'సలార్ 2'. ప్రస్తుతం 'ఫౌజీ', 'స్పిరిట్' షూటింగ్స్‌లో బిజీగా ఉన్న ప్రభాస్× వాటి తర్వాత 'కల్కి 2'ను మొదలు పెట్టి, ఆపై 'సలార్ 2'పై దృష్టి పెట్టనున్నాడని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ప్రశాంత్ నీల్ ఇతర ప్రాజెక్టులు పూర్తి చేసిన తర్వాతే 'సలార్ 2' పట్టాలెక్కే అవకాశం ఉంది.ఎన్టీఆర్ – కొరటాల శివ కాంబినేషన్‌లో వచ్చిన 'దేవర'కు సీక్వెల్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 'దేవర 2' స్క్రిప్ట్ పనులు ఇప్పటికే కొనసాగుతున్నాయని, త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లే అవకాశముందని సమాచారం. యంగ్ హీరో తేజ సజ్జ కూడా సీక్వెల్స్ రేసులో ముందంజలో ఉన్నాడు. 'జాంబిరెడ్డి 2', 'జై హనుమాన్', 'మిరాయ్ 2' చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. 'జై హనుమాన్'లో కన్నడ స్టార్ రిషబ్ శెట్టి కీలక పాత్ర పోషించనున్నాడనే వార్త సినిమాపై మరింత హైప్ తీసుకొచ్చింది. చిన్న సినిమాల సీక్వెల్స్ కూడా రేసులో ఉన్నాయి. 'ఈ నగరానికి ఏమైంది' సీక్వెల్ 'జుచీజు రిపీట్' పేరుతో రాబోతోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి వచ్చిన'మ్యాడ్' సిరీస్ ఇప్పటికే రెండు భాగాలతో విజయం సాధించగా, ఇప్పుడు 'మ్యాడ్ జూనియర్స్' రూపొందుతోంది. హారర్ థ్రిల్లర్ 'పొలిమేర 3'ను పాన్ ఇండియా స్థాయిలో తీసుకురావడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఇవి మాత్రమే కాకుండా 'పుష్ప 3','కార్తికేయ 3', 'టిల్లు క్యూబ్', 'కేజీఎఫ్ 3' వంటి ప్రాజెక్టులు కూడా భవిష్యత్తులో రాబోతున్నాయి. వీటిపై అధికారిక ప్రకటనలు ఆలస్యమవుతున్నా ప్రేక్షకుల్లో మాత్రం భారీఆసక్తి ఉంది.మొదటి భాగం విజయా న్ని కొనసాగించడం సీక్వెల్‌లకు పెద్ద సవాలే. కథ, ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ బ్యాలెన్స్‌గా ఉంటేనే ప్రేక్షకులను ఆకట్టుకోవచ్చు. అయితే ట్రేడ్ వర్గాల అభిప్రాయం ప్రకారం రాబోయే సీక్వెల్స్ కూడా విజయవంతమైతే టాలీవుడ్‌లో ఈ ట్రెండ్ మరింత వేగంగా విస్తరించే అవకాశముంది.

# తెలుగు నేర్చుకుంటున్న ప్రియాంక చోప్రా..



సూపర్ స్టార్ మహేష్ బాబు- దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో పాన్ ఇంటర్నేషనల్ ప్రాజెక్ట్ రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ 'వారణాసి' టైటిల్ అనౌన్స్‌మెంట్ హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌లో గ్రాండ్‌గా జరిగింది. మహేష్ ఫస్ట్‌లుక్, గ్లింప్స్‌తో జక్కన్న ప్రపంచానికి కొత్త రూపాన్ని పరిచయం చేస్తే, బాలీవుడ్ స్టార్ ప్రియాంక చోప్రా ఈవెంట్‌లో సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచారు.

స్టేజ్‌పైకి వచ్చిన ప్రియాంక చోప్రా తెలుగులో "హలో హైద రా బాద్","తగలబెట్టేద్దామా?" అంటూ అభిమానులను పలకరించడంతోహాల్ అంతా హర్షధ్వనులతో మార్మోగింది. ఈ క్యూట్ తెలుగు డైలాగులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

ఈవెంట్ కోసం ప్రత్యేకంగా తెలుగు ప్రాక్టీస్ చేసిన వీడియోను కూడాఆమె షేర్‌చేయగా, ఆ డెడికేషన్‌పై నెటిజన్లు ఫిదా అవుతున్నారు."సినిమాలో కంటె లైవ్ స్టేజ్‌పై తెలుగు మాట్లాడడం చాలా కష్టం"అంటూ ప్రియాంక చెప్పిన మాటలు అందరిదృష్టిని ఆకర్షించాయి. ఇందు కోసం ప్రత్యేకంగా ఒక డైరీ మెయింటైన్ చేస్తున్నట్లు వెల్లడించారు. 'వారణాసి' చిత్రంలో ప్రియాంకనే హీరోయిన్ అని నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. ఆమె 'మందాకిని' పాత్రలో కనిపించనున్నారు.ఇప్పటికే విడుదలైన ఆమె ఫస్ట్‌లుక్ భారీ హైప్ క్రియేట్ చేస్తుంది. గుహలో దేవతా విగ్రహాల మధ్య చీర కట్టుకుని గన్ పట్టుకుని కనిపించిన మాస్ అవతారం అందరినీ ఆశ్చర్యపరిచింది. టీజర్‌లో ప్రత్యేకంగా చూపించిన చిన మస్తానా దేవి టెంపుల్ సన్నివేశం చర్చనీయాంశమైంది. ప్రమాదంలో చిక్కుకున్న ప్రియాంకను హీరో కాపాడే విజువల్స్ థ్రిల్లింగ్‌గా అనిపించాయి.

చిన మస్తాదేవి తాంత్రిక పూజల్లో ఆరాధించే రౌద్రరూపం. ముఖ్యంగా టిబెటిన్ తాంత్రిక సంప్రదాయాల్లో ఈ దేవికి ప్రత్యేక స్థానం ఉంది.చిన్నమస్తా, ప్రచండ చండిక, జోగని మావంటి పేర్లతో కూడా పిలుస్తారు. టీజర్‌లో ఈ దేవి విగ్రహం చుట్టూ రూపొందించిన సన్నివేశాలు సినిమాకు కీలకం కానున్నాయని తెలుస్తోంది.

ఈ పాత్రను రాజమౌళి ఎలా తీర్చిదిద్దారు? ఏ ప్రపంచంలో ఆమె పాత్ర విస్తరించబోతుంది? అనేదానిపై అభిమాను ల్లో భారీ ఆసక్తి నెలకొంది. మహేష్ – రాజమౌళి కాంబినేషన్‌కు తోడు ప్రియాంక చోప్రా శక్తివంతమైన పాత్రలో కనిపించబోతుం డటంతో 'వారణాసి'పై ఎక్స్‌పెక్టేషన్స్ మరింత పెరిగాయి.




# రజనీకాంత్ బయోపిక్ రెడీ..



కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ అంటే ఉండే క్రేజ్ గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పని లేదు. ఆయన వాకింగ్ స్టైల్, డ్యాన్స్‌కే కోట్లాది మంది అభిమానులు ఫిదా అయ్యారు. బస్ కండక్టర్ స్థాయి నుంచి స్టార్‌గా ఎదిగిన ఆయన ప్రయాణం ఇండస్ట్రీలో ఎందరికో స్ఫూర్తి. ఆయన బయోపిక్ సిల్వర్ స్క్రీన్‌పై రానుందంటూ ఎప్పటి నుంచో ప్రచారం సాగుతోంది. తాజాగా దీనిపై ఆయన కుమార్తె ఐశ్వర్య ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.రజనీ కాంత్ బయోపిక్‌పై తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఐశ్వర్య ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్ చెప్పారు. తన తండ్రి ఆటో బయోగ్రఫీ వర్క్ ఇప్పటికే ప్రారంభం అయినట్లు తెలిపారు. ఇది రిలీజ్ అయ్యాక వరల్డ్ వైడ్‌గా ఓ సెన్సేషన్ అవుతుందని అన్నారు. దీంతో అభిమానుల్లో ఓ కొత్త ఉత్సాహం నెలకొంది. అయితే, ఈ బయోపిక్‌లో ఎవరెవరు నటిస్తున్నారు? ఎవరు డైరెక్ట్ చేయబోతున్నారు? అనే వివరాలు తెలియాల్సి ఉంది. త్వరలోనే దీనిపై క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉంది. ఇండస్ట్రీలో ఎఐ వినియోగం మంచిదే అయినా అది ఎప్పటికైనా కృత్రిమమే అనేది గుర్తించుకోవాలన్నారు ఐశ్వర్య. అధునాతన టెక్నాలజీ సాయంతో 'కోచ్చాడయాన్ (2014)' వంటి విజువల్ వండర్ తెరకెక్కించగలిగామని చెప్పారు. వీలైతే భవిష్యత్తులో అలాంటి మూవీస్ తీయడం తనకు ఇష్టమని అన్నారు.

'3', 'లాల్ సలామ్' వంటి చిత్రాలకు దర్శకత్వం వహించిన ఐశ్వర్య... 'విత్ లవ్' అనే మూవీకి నిర్మాతగా వ్యవహరించారు.ఈ మూవీలో 'టూరిస్ట్ ఫ్యామిలీ' డైరెక్టర్ అభిషన్ జీవింత్ హీరోగా నటించగా... మదన్ దర్శకత్వం వహించారు. 'ఛాంపియన్' ఫేం అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటించారు. ఫిబ్రవరి 6న సినిమా తెలుగులోనూ రిలీజ్ కానుంది. అటు, రజనీకాంత్ ప్రస్తుతం 'జైలర్ 2'తో బిజీగా ఉండగా జూన్ 12న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ భారీ యాక్షన్ ఎంటర్టైనర్‌ను సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది.

## 'హనీ' ట్రైలర్ లాంచ్‌లో దివి వాద్య కామెంట్స్ వైరల్

# బెదిరిస్తారు, ఆ తర్వాత మామిడికాయలు ఇస్తారు





బుల్లితెరపై ప్రసారమైన పాపులర్ రియాలిటీ షో బిగ్ బాస్ సీజన్ 4 ద్వారా మంచి గుర్తింపు సంపాదించుకున్న తెలుగు నటి దివి వాద్య. బిగ్ బాస్ షో అనంతరం వరుస సినిమాల్లో అవకాశాలు అందుకుంటూ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్తోంది. తాజాగా ఆమె కీలక పాత్రలో నటించిన తెలుగు హారర్ సైకలాజికల్ థ్రిల్లర్ చిత్రం 'హనీ' ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. పలాస ఫేమ్ దర్శకుడు కరుణ కుమార్ రచన, దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో టాలీవుడ్ హీరో నవీన్ చంద్ర, నటి దివ్య పిళ్లై ప్రధాన పాత్రల్లో నటించగా, సీనియర్ నటుడు రాజా రవీంద్ర కూడా ముఖ్య పాత్ర పోషించారు. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన లభించడంతో చిత్రబృందం ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో దివి వాద్య చేసిన సరదా వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈవెంట్‌లో మాట్లాడిన దివి మొదట దర్శకుడు కరుణ కుమార్‌తో పని చేయాలనే తన కోరికను వ్యక్తపరుస్తూ, పలాస సినిమా సమయంలో కలిసినా అప్పట్లో అవకాశం రాలేదని, ఈ కథ వినగానే చాలా ఎగ్జైటెడ్‌గా ఫీలయ్యానని తెలిపింది. నవీన్ చంద్ర, దివ్య పిళ్లై, రాజా రవీంద్ర వంటి అనుభవజ్ఞులైన నటులతో కలిసి పని చేయడం ఆనందంగా ఉందని, ఈ సినిమా ప్రేక్షకులను వెంటాడే విధంగా ఉంటుందని, అందరూ ఫిబ్రవరి 6న థియేటర్లకు వెళ్లి చూడాలని కోరింది. అనంతరం మీడియా ప్రతినిధులు ఆమె పాత్ర గురించి ప్రశ్నించగా, ట్రైలర్‌లో కనిపిస్తున్నట్లు తన క్యారెక్టర్‌లో డార్క్ షేడ్స్ ఉంటాయని సింపుల్‌గా సమాధానం ఇచ్చింది. అయితే ఆమె అలా చెప్పగానే పక్కనే ఉన్న రాజా రవీంద్ర "ఏయ్" అంటూ సరదాగా వారించడం అక్కడ నవ్వులు పూయించింది. దానికి స్పందించిన దివి "చెప్పొద్దా?" అంటూ సరదాగా ప్రశ్నించగా, రాజా రవీంద్ర నిశ్శబ్దంగా ఉండిపోయాడు. వెంటనే దివి "ఇలా అందరి ముందు బెదిరిస్తారు× ఎవరు లేనప్పుడు మాత్రం మామిడి కాయలు ఇస్తారు" అని చమత్కరించడంతో హాల్ మొత్తం నవ్వులతో మార్మోగింది. దాంతో రాజా రవీంద్ర షూటింగ్ సమ్మర్‌లో జరిగిన విషయమని వివరణ ఇచ్చాడు. రిపోర్టర్లు మామిడి కాయల విషయంపై అడగగా, సెట్స్‌లో రాజా రవీంద్ర గారి హాస్పిటాలిటీ చాలా బాగుండేదని, అదే ఉద్దేశంతో అలా అన్నానని దివి క్లారిటీ ఇచ్చింది. అనంతరం తన పాత్రపై మాట్లాడుతూ, సినిమాలో తన డార్క్ సైడ్ ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తుందని, ఇలాంటి నెగెటివ్ లేదా డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రలు భవిష్యత్తులో మరింత వస్తాయని ఆశిస్తున్నానని చెప్పింది. దర్శకుడు కరుణ కుమార్ తన నుంచి అద్భుతమైన పెర్ఫార్మెన్స్ తీసుకున్నారని, తానేనా ఇలా చేశానని అనిపించేలా పని చేయించారని పేర్కొంది. మొత్తానికి 'హనీ' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో దివి వాద్య చేసిన సరదా వ్యాఖ్యలు, రాజా రవీంద్రతో జరిగిన ఫన్నీ మోమెంట్స్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215